జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 12 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 247 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సందర్శకులకు ఎర్రకోట మూసివేత

వెల్లడించిన ఆర్కియాలజీ శాఖ

న్యూఢిల్లీ,నవంబర్11(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు


మిగతా12లో..

## తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గ్రేటర్ హైదరాబాద్ లో రానున్న రోజులలో త్రాగు నీటి

మిగతా 2లో..



## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన
# మృతుల సంఖ్య

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో ముగ్గురు మృతి
- సిసిటివి దృశ్యాల ఆధారంగా కారు గుర్తింపు
- పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరం
- ఆత్మాహుతి బాంబర్‌గా ఉమర్ గుర్తింపు
- టెర్రరిస్ట్ గ్రూపులో పుల్వామాకు చెందిన వైద్యుడు
- ఢిల్లీ బాంబు పేలుడుతో కేంద్రం అప్రమత్తం
- విమానాశ్రయాల్లో హై సెక్యూరిటీ అమలు
- ప్రధాన నగరాల్లో దళాల నిఘా కట్టుదిట్టం

**న్యూఢిల్లీ,నవంబర్11(ప్రజాజ్యోతి):** ఢిల్లీ నగరాన్ని కుదిపేసిన ఎర్రకోట పేలుడు ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగింది. సోమవారం సాయంత్రం ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద జరిగిన ఈ భయానక పేలుడులో తొలుత 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న వారిలో మరో ముగ్గురు ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12కు చేరింది. ప్రస్తుతం తీవ్ర గాయాలతో 17 మంది లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎర్రకోటకు అతి

మిగతా 12లో..

## బాంబు దాడి నిందితులను వదలబోం

భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక

బాధాతప్త హృదయంతో ఇక్కడికి వచ్చానని వెల్లడి



**న్యూఢిల్లీ, నవంబర్11(ప్రజాజ్యోతి):** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు

మిగతా 12లో..

# కాంగ్రెస్‌కు 46శాతం..

## బిఆర్ఎస్‌కి 43శాతం, బిజెపి 6శాతం

### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే హవా

### అన్ని ఎగ్జిట్ పోల్స్‌లోనూ కాంగ్రెస్‌కే మొగ్గు




**హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి):** తెలుగు రాష్ట్రాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఈనెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో గెలుపెవరిదనేదానిపై ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఇలా ఉన్నాయి. వివిధ సర్వేల ఆధారంగా అక్కడ కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ముందంజలో ఉండగా బిఆర్ఎస్ రెండోస్థానంలో ఉంది. ఇక బిజెపి అతి తక్కువ ఓట్ల శాతంతో మూడో స్థానంలో ఉంది. చాణక్య స్ట్రాటజీస్ కాంగ్రెస్‌కు 46శాతం, భారత రాష్ట్ర సమితికి 43 శాతం,

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

- క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం
- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి
- పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు

**హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూ లైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా

మిగతా 2లో..

## రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

విషప్రయోగంతో ప్రజలను మట్టుపెట్టాలని కుట్ర

భారీస్థాయిలో రేసిన్ విషం తయారు చేసినట్లు గుర్తింపు

**హైదరాబాద్,నవంబర్11:** అరెస్టైన ఉగ్రవాది డాక్టర్ మొయినుద్దీన్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. గుజరాత్ ఏటీఎస్ బృందం రాజేంద్రనగర్ ప్రాంతంలో సయ్యద్ మొయినుద్దీన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విచారణలో కీలక సమాచారం బయటకు వచ్చినట్టు తెలుస్తోంది. సమాచారం ప్రకారం, మొయినుద్దీన్ భారీ స్థాయిలో విషప్రయోగం చేసి చంపాలని కుట్ర పన్నినట్లు వెల్లడైంది. అతను రెసిన్ అనే ప్రాణాంతక రసాయనాన్ని తయారు చేస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ విషాన్ని దేవాలయాల నీటి ట్యాంకుల్లో, పబ్లిక్ వాటర్ ట్యాంక్‌లో కలిపి పెద్ద ఎత్తున ప్రజలను చంపాలని కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. మొయినుద్దీన్ నుంచి

మిగతా 12లో..

## అశ్రునయనాల మధ్య అందెశ్రీ
# అంత్యక్రియలు

- పాడెమోసి ప్రేమ చాటుకున్న సీఎం రేవంత్
- హాజరైన పలువురు నేతలు, మంత్రులు, కళాకారులు
- పోలీసుల గౌరవ వందనం మధ్యఅంత్యక్రియలు పూర్తి
- అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం
- ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా
- పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి):** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమ యాత్ర నిర్వహించారు.

మిగతా 2లో..

## బీహార్‌లో
# ఎన్‌డిఎకే పట్టం

మరోమారు నితీశ్‌కు బీహారీల ఓటు

అన్ని ఎగ్జిట్ సర్వేల ఫలితాలు ఎన్‌డిఎకు అనుకూలం



**పాట్నా,నవంబర్11(ప్రజాజ్యోతి):** దేశంలో అతి పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు ఏ పార్టీకి పట్టం కడతాడంటూ దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఎన్నికల్లో విజయవకాశాలు ఎన్డీయే కూటమికి ఉన్నాయంటూ పలు సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఈ సర్వేల ఫలితాలు నిజమవుతాయా అనేది తెలియాలంటే.. నవంబర్ 14వ తేదీ వరకు ఆగాల్సి ఉంది. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో 67 శాతానికిపైగా ఓటింగ్ నమోదు అయినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల వేళ.. ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో ఎన్డీయే కూటమి, మహా ఘట్‌బంధన్‌ల మధ్య

మిగతా 12లో..

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టుల మృతి

**రాయపూర్, నవంబర్11(ప్రజాజ్యోతి):** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నేషనల్ పార్కు అడవుల్లో భద్రతా బలగాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలిలో భారీగా ఆయుధసామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ మేరకు జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్

మిగతా 12లో..

## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

సిట్ విచారణకు హాజరైన విజయ్ దేవరకొండ

**హైదరాబాద్,నవంబర్11 (ప్రజాజ్యోతి):** బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్ కేసులో నటుడు విజయ్‌దేవరకొండ సీఐడీ సిట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో

మిగతా 12లో..

## వరదబాధితులకు ప్రభుత్వం
# తక్షణ సాయం

### రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్,నవంబర్ 11(ప్రజాజ్యోతి):** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ౼ూగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.



# సంపాదకీయం

## దేశ ప్రజలారా పారాహుషార్ !

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు. ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10 నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు.

పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.

### అశ్రునయనాల మధ్య అందెశ్రీ
# అంత్యక్రియలు






మొదటిపేజీ తరువాయి..

అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థీవ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అందె శ్రీ అంత్యక్రియల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితాంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలుగా అందెశ్రీని పద్మశ్రీతో గౌరవించుకునేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## సందర్శకులకు ఎర్రకోట మూసివేత

మొదటిపేజీ తరువాయి..

ఘటన నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు సందర్శకులకు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది. కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను కూడా మూసివేశారు.

## తాగు నీటి సమస్యరాకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి..

సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్ విభాగం పని తీరుపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మంజీర, సింగూరు, గోదావరి పనులపై సమీక్ష చేశారు. భూసేకరణ, పైప్ లైన్ల నిర్మాణం పై అధికారులతో చర్చించారు. ఇరిగేషన్, రెవెన్యూ, అటవీ, రోడ్లు, భవనాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ నిర్దేశిరచిన ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సహకరించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హైదరాబాద్ వాటర్ వర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఊఓఆం కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖఆఅఈ డాక్టర్ సి. సువర్ణ, రంగారెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్లు, మిషన్ భగీరథ అధికారి కృపాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు 46శాతం..

మొదటిపేజీ తరువాయి..

బిజెపి 6 శాతం ఓట్లు వస్తాయని అంచనా వేసింది. హెచ్ఎంఆర్ సర్వే.. కాంగ్రెస్‌కు 48.3శాతం, భారత రాష్ట్ర సమితికి 43.18శాతం, భాజపాకు 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముందని పేర్కొంది. స్మార్ట్ పోల్ సర్వే .. కాంగ్రెస్‌కు 48.2శాతం, భారత రాష్ట్ర సమితికి 42.1 శాతం, భాజపాకు 7.6 శాతం, ఇతరులకు 2.1శాతం ఓట్లు పోలయ్యే అవకాశముందని తెలిపింది. మొత్తంగా అన్ని సర్వేల్లోనూ కాంగ్రెస్ ఋూదక్యం కనిపించింది. దీంతో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది.

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మందకొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాందాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్లు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్

హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి): నార్త్ ఈస్ట్ కనెక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ నెల 21,22 తేదీల్లో ఐమాక్స్ థియేటర్ లోని స్క్రీన్ -4, స్క్రీన్ -5 లలో పలు భాషల సినిమాలను ప్రదర్శించనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 8 సినిమాలతో పాటు 4 తెలుగు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆయా సినిమాల దర్శకులు, ఇతర ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. ఐమాక్స్ థియేటర్ ను మంగళవారం స్పెషల్ కమిషనర్ సందర్శించారు. సినిమాల ప్రదర్శనకు, ఆహ్వానితులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకి, థియేటర్ నిర్వాహకులకు సూచించారు. వివిధ వేదికలపై ఐటి, కల్చర్ ప్రోగ్రామ్‌ల తో పాటు సినిమాలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫిలం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సినిమాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, రాధా కిషన్, ఉప సంచాలకులు యాసా వెంకటేశ్వర్లు, థియేటర్ జనరల్ మేనేజర్ వెంకట ప్రసాద్, ప్రతినిధి రఘురామ్, జఈక్ష ప్రతినిధి సంజయ్, మాచిరాజు సాయి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతల బెదిరింపులు

### మహిళ అని కూడా చూడకుండా హేళన
### ఓటమి భయంతోనే ఆగడాలకు దిగారన్న సునీత

హైదరాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్‌లో ఓటర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించారని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటేయాలని బెదిరింపులకు దిగుతూ.. మాట వినకపోతే బూతులు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అభ్యర్థి అని చూడకుండా బూతులు మాట్లాడతారా అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న రౌడీయిజం భరించలేక మాగంటి సునీత ఉద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ గూండాల బెదిరింపులకు ఓటర్లు భయపడవద్దని సూచించారు. విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుందని మాగంటి సునీత అన్నారు. స్టేట్‌లో ఉన్న ఆకు రౌడీలంతా జూబ్లీహిల్స్‌లో తిరుగుతున్నారని తెలిపారు. సురేశ్ యాదవ్ అనే వ్యక్తి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు జూబ్లీహిల్స్‌లో ఏం పని అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరగాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ ఏజెంట్లు కూర్చుంటే వాళ్లను కూర్చోనివ్వడం లేదని తెలిపారు. పోలింగ్ బూతుల్లోని టేబుళ్లను బయట పడేస్తున్నారని తెలిపారు. పోలీసులు వారి దగ్గరి టేబుల్స్, చైర్లు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని మండిపడ్డారు.



బిర్యానీల్లో డబ్బులు పెట్టి ఓటర్లకు ఇస్తున్నారని చెప్పారు. బిర్యానీ ప్యాకెట్లను చూసి కూడా పోలీసులు వదిలేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్‌ల్లో రిగ్గింగ్ చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు వీల్‌చైర్స్ కూడా సరిపడేంతగా పెట్టలేదని తెలిపారు. రజియా అనే అమ్మాయి ఇంటికి వెళ్లి దాడులకు దిగుతున్నారని అన్నారు. ఓటింగ్‌కు ఇంకా నాలుగు గంటల సమయం ఉండగా.. దయచేసి ప్రజలంతా బయటకొచ్చి ఓట్లు వేయాలని మాగంటి సునీత కోరారు. జూబ్లీహిల్స్ ఓటర్లు చైతన్యం ప్రదర్శించి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని రౌడీరాజ్యంగా మార్చేశారని తెలిపారు. నవీన్ యాదవ్ మనుషులు వచ్చి రేపు నీ సంగతి చెప్తానని నన్నే బెదిరించారని పేర్కొన్నారు. ఇలాంటి రౌడీ రాజ్యాన్ని అడ్డుకోవాలంటే కేసీఆర్ పార్టీని గెలిపించాలని కోరారు. నా భర్త మాగంటి గోపీనాథ్ ఎన్నో ఎన్నికల్లో పోటీ చేశాడు.. కానీ ఇంత దౌర్జన్యం ఎప్పుడూ చూడలేదని సునీత అన్నారు. 13వ తేదీవరకు ఎన్ని కుట్రలు చేస్తారో చేయండి.. 14వ తేదీ తర్వాత నేను గెలిచాక అందరి సంగతి చెబుతానని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ప్రజలందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

**LOST OF PASSPORT**

I, **Sowmithri Venkat Charyulu** S/o. **Sowmithri Gopala Charyulu,** R/o. 7-2-1271/1/25/1, Sanathnagar, Hyderabad – 500 018 S/o. Sowmithri Gopala Charyulu, R/o. 7-2-1271/1/25/1, Sanathnagar, Hyderabad – 500 018.This notice is hereby given to caution the general public that the above said has lost his original passport bearing no. U 138997, issued at Hyderabad on Dt. 05th May 1995, while during the HDFC Bank visit at Balanagar. A complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office.The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner. If anyone found may handover the documents to the undermentioned.

**From:**
**Sowmithri Venkat Charyulu**
**Mob: 8019802415**

## ఆటోమొబైల్, షో రూమ్‌ల కార్యవర్గం ఎన్నిక




**జన్నారం, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల ఆటోమొబైల్స్ మరియు షోరూంల కార్యవర్గాన్ని మంగళవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొట్ల గోపాల్, కోశాధికారిగా మామిడి హరికృష్ణ, కార్యదర్శిగా నరసింహులు, ఉపాధ్యక్షుడిగా నర్సయ్య, శంకర్, లక్ష్మణ్, రంజిత్, సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటోమొబైల్స్ మరియు షోరూం యజమానులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి శిక్ష తప్పదు

**వాంకిడి తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది తీరుపై ప్రజల్లో ఆగ్రహం**

**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా నవంబర్ 11 ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్ :** ప్రజా సేవకు ప్రతీక కావాల్సిన వాంకిడి తాసిల్దార్ కార్యాలయం ఇప్పుడు ప్రజా కష్టాలకు కేంద్రబిందువుగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం, సమయపాలన లేమి, ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి వలన మండలవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యాలయానికి కొంతమంది సిబ్బంది మధ్యాహ్నం సమయాల్లో రావడం, ఫైళ్లను పట్టించుకోకపోవడం, ప్రజలతో తగిన విధంగా మాట్లాడకపోవడం వంటి అంశాలు రోజువారీ వ్యవహారంగా మారాయి. తాసిల్దార్ గారు లేకపోవడం లేదా "రేపు రండి", "ఇంకా ఫైల్ సంతకం కాలేదు" అనే మాటలతో ప్రజలను తిరస్కరించడం సాధారణమైపోయిందని స్థానికులు మండిపడ్డారు. రేషన్ కార్డులు, ఆదాయ ధ్రువపత్రాలు, కుల ధ్రువపత్రాలు, భూ పత్రాలు వంటి ప్రభుత్వ సేవల కోసం పలుమార్లు తలుపులు తట్టినా పని పూర్తవడం లేదని బాధితులు తెలిపారు. "ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే తమ బాధ్యతల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, పేద ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అని ప్రశ్నిస్తున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వృద్ధులు, మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు గంటల తరబడి క్యూలో నిలబడి చివరికి ఖాళీ చేతులతో వెనుదిరగాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.



"ప్రజల కష్టాలు వారికి కనబడవు, సిబ్బందికి మాత్రం సెల్ ఫోన్‌లు, వ్యక్తిగత పనులే ముఖ్యమైపోయాయి" అని గ్రామస్థులు విమర్శించారు. ప్రజలు కలెక్టర్‌ను విజ్ఞప్తి చేస్తూ, తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజా సేవా ధోరణిపై తక్షణ పరిశీలన చేయాలని, బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "ప్రజలకు సేవ చేయని అధికారులు ఈ ప్రజలను వేధించే నిర్లక్ష్యానికి శిక్ష తప్పదు" అని స్థానికులు హెచ్చరించారు.

## అక్రమ పట్టాల దుర్వినియోగం బాధితులు దాడికి సిద్ధం, వెంటనే విచారణ కావాలి



**ఆసిఫాబాద్ జిల్లా నవంబర్ 11(ప్రజా జ్యోతి : క్రైమ్ రిపోర్టర్) :** వాంకిడి మండలంలోని కమన గ్రామానికి చెందిన లోబడే విమల, భర్త పెంటు తమ భూములను అక్రమంగా వేరే వారిపై పట్టా జారీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామస్తులు చెప్తున్న ప్రకారం పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించి రికార్డులలో మార్పులు చేయబడ్డాయని శక్యం. ఇటువంటి అవినీతిని నిర్లక్ష్యం చేయవద్దని స్థానికులు డీసీ, ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా డిమాండ్ చేస్తున్నార్ష్మ అవసరమైతే ఎఫ్ఐఆర్ నమోదు చేయించి స్వతంత్ర విచారణకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. తక్షణ, పారదర్శక చర్యలు తీసుకోకపోతే గ్రామస్తులు శాంతిపూర్వక ఉద్యమాలు, ర్యాలీల ద్వారా తమ హక్కులు రక్షిస్తామని తెలిపారు.

## పత్తి రైతులపై నిలువుదోపిడీ

**– ప్రైవేట్ వ్యాపారుల హవా అధికారులు మౌనమే**

**ఆసిఫాబాద్ నవంబర్ 11 ప్రజాజ్యోతి :** పత్తి రైతులు ఈ సీజన్‌లో బహుముఖ దోపిడీకి గురవుతున్నారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గిపోవడంతో రైతులు ఇప్పటికే నష్టపోయిన పరిస్థితుల్లో, ప్రభుత్వ మార్కెట్లు అధిక తేమ శాతం పేరుతో కొనుగోలు చేయకపోవడం రైతుల సమస్యలను మరింత పెంచుతోంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తూ నిలువుదోపిడీ చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ శాఖ, తునికలా శాఖ అధికారులు ఈ అక్రమాలపై కన్నెత్తి చూడకపోవడం రైతుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. కంటల తనిఖీల విషయంలో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కంటల రూపంలో మరో దోపిడీ జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్ యాప్' రైతులకు మరింత ఇబ్బంది కలిగిస్తోందని వారు చెబుతున్నారు. యాప్‌లో స్లాట్ బుక్ చేసుకుని వెళ్లినా అధిక తేమ ఉందని పత్తిని రిజెక్ట్ చేస్తున్నారని, యాప్‌లో తేమ శాతం వివరాలు చూపించే సదుపాయం లేకపోవడం కూడా ఒక రకమైన దోపిడీ అని రైతులు అంటున్నారు. కనీసం ఈ ఏడాది పత్తికి రూ.12,000 కనీస మద్దతు ధర (యంఎస్పి) ప్రకటించాలని, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీ నుంచి రైతులను రక్షించాలని, తేమశాతం లేదా ఎకరానికి క్వింటల్ పరిమితులు వంటి షరతులు తొలగించాలని అఖిల భారత విప్లవ రైతు సంఘం (ఏఐకేకేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం కన్వీనర్ గోగార్ల తిరుపతి (కోమరం భీమ్ జిల్లా, ఆసిఫాబాద్) మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజన్న ప్రభుత్వాన్ని వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అక్రమ పట్టాల దందా

**అధికారుల అవినీతి బహిర్గతం, విచారణ లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదు**

**అసిఫాబాద్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి క్రైమ్ రిపోర్టర్) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కమన గ్రామంలో అక్రమ పట్టాల వ్యవహారం పెద్ద దుమారాన్ని రేపుతోంది. గ్రామానికి చెందిన లోబడే విమల, ఆమె భర్త పెంటు తమ కష్టార్జిత భూములను వేరే వ్యక్తుల పేర్లపై అక్రమంగా పట్టాలు జారీ చేశారని ఆరోపించారు. బాధితులు చెబుతున్న ప్రకారం తమ భూముల రికార్డులను లంచాల ఆధారంగా మార్చి అధికారుల సాయంతో ఇతరుల పేర్లకు బదిలీ చేసినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించి పట్టాల వ్యవహారం సజావుగా జరిగిందని గ్రామస్థుల అభిప్రాయం. నిజాయితీగా జీవించే రైతులు, కూలీలు అవినీతి అధికారుల బలి కావడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. తమ స్వంత భూములపై కూడా ఇప్పుడు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.



రెవెన్యూ శాఖలో లంచాల పర్వం రోజురోజుకీ పెరిగిపోతోందని, అధికారులు మామూలు ప్రజల పీడనకు మారారని ప్రజలు మండిపడుతున్నారు. "భూమి మాది : పట్టా వేరేవాడిదా? ఇదేనా ప్రభుత్వ పారదర్శకత?" అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్‌లు తక్షణంగా స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. రికార్డులు పరిశీలించి నేరపూరితంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లంచాలు తీసుకున్నవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. తక్షణ విచారణ చేపట్టకపోతే గ్రామస్థులు సమగ్ర నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ఆందోళనలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. ప్రజల కష్టార్జిత భూములు అధికారుల లంచగొండితనానికి బలి కాకూడదని, ఈ దందాకు పాల్పడిన వారిని ప్రజలముందు నిలబెట్టి విచారణ జరపాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. "ఇక సహించము : న్యాయం దక్కే వరకు పోరాటం ఆగదు" అంటూ గ్రామంలో నినాదాలు మార్మోగుతున్నాయి.

# తమ సమస్యలను నమ్మకంగా పంచుకోవడం, అవసరమైతే సహాయం కోరడం అనేది బలహీనత కాదు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్**

**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి) :** తమ సమస్యలను నమ్మకంగా పంచుకోవడం, అవసరమైతే సహాయం కోరడం అనేది బలహీనత కాదం, అది మానసిక ధైర్యానికి సంకేతమని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., అన్నారు. పోలీసు సిబ్బందికి వ్యక్తిగత భద్రత, స్వీయ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం ప్రజా సేవలో, నేర నిరోధక కార్యక్రమాల్లో నిమగ్నమై అధిక పని ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు, చెడు అలవాటు వంటి కారణాలతో కొంతమంది సిబ్బందిలో మానసిక ఆందోళన, నిస్పృహ పెరగడంతో, పోలీసు సిబ్బందిలో వ్యక్తిగత భద్రతా ప్రమాణాలు, మానసిక స్థైర్యం, స్వీయ క్రమశిక్షణ, మరియు విధి నిర్వర్తనలో ప్రవర్తనా నియమావళి పట్ల అవగాహన పెంపొందించే లక్ష్యంతో పోలీస్ కమీషనర్ ప్రత్యేక చొరవతో వైద్య నిపుణులు సహాయంతో అవగాహన కార్యక్రమం కమీషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులు హాజరై సిబ్బందితో మాట్లాడారు. సీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధి నిర్వర్తనలో శారీరక, మానసిక ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ఒత్తిడి పరిస్థితుల్లో




ప్రశాంతత, సహనం పాటించడం, సహచరుల మధ్య పరస్పర గౌరవం, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం వ్యవహరించాలన్నారు. పోలీసులు సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే వ్యక్తిగత స్థాయిలో క్రమశిక్షణ, ప్రవర్తనా ప్రమాణాలు అత్యంత అవసరమని, ఒత్తిడి, నిరాశ, నిస్పృహలను ఎదుర్కొనే పద్ధతులు, ఆత్మహత్య ఆలోచనలు రాకుండా మానసిక బలాన్ని పెంపొందించే మార్గదర్శ



కాలు సిబ్బంది మధ్య పరస్పర సహకారం కౌన్సిలింగ్ ప్రాముఖ్యత, సేవా స్ఫూర్తి, కుటుంబ సమతౌల్యం, మరియు వ్యక్తిగత సంతోషం మరింత మెరుగుపడుతుందన్నారు. స్వీయ క్రమశిక్షణ, ఆచరణలో సమన్వయం, వ్యక్తిగత జీవనశైలి, కుటుంబ సమతుల్యత వంటి అంశాలపై నిపుణులు ప్రత్యేక సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఎంవి ఐ సంతోష్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సైకాలజిస్ట్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ఐదామోదర్, శ్రీనివాస్, సిసి హరీష్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా చేసిన సేవలు చిరస్మరణీయం

**– కలెక్టర్ అభిలాష అభినవ్**

**– కలెక్టరేట్‌లో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకుంటూ, స్వాతంత్రం అనంతరం భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం శ్రమించి, అనేక సంస్కరణలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. మైనారిటీల విద్యా అభివృద్ధి, మహిళా విద్యా ప్రోత్సాహానికి ఆయన చూపిన కృషి ఎంతో విలువైనదని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యువత ఆయన ఆలోచనలను, విలువలను అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మైనార్టీ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవ భావంతో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల బాగోగులు కోసం వందలాది మందికి ఉచితంగా తన మొబైల్‌లో ఉచిత సేవలు అందిస్తున్న ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 11, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ ఆగిపోకుండా అలాగే సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా వైద్య సౌకర్యంలో ఆటంకం ఏర్పడకుండా ఉండేందుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ గత కొన్ని ఏళ్లుగా సేవ భావంతో విశ్రాంత ఉద్యోగుల బాగోగులు కోసం తాను నివసిస్తున్న కాలనీలోతో పాటు తన స్వగృహంలో కూడా ఉచితంగా సేవలను అందిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఈ నెల మొదటి రోజు నుంచి అలాగే ప్రత్యేకంగా నిన్న, ఈ రోజు (సోమ, మంగళ) శుభాకార్యాలయాలకు హాజరు అయిన సందర్భంగా కూడా అక్కడ మొబైల్‌లో జీవన్ ప్ర మాన్ పోర్టల్ ద్వారా సింగరేణి



విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, సీపీఆర్ఎంఎస్ వివరాలను పంపించి అందరి మన్ననలను అందుకున్నారు . ఈ ఏడాది కూడా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు నిరంతరం పెన్షన్, సీపీఆర్ఎంఎస్ మెడికల్ కార్డ్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం పొందాలంటే వారి ఆధార్ కార్డ్, పెన్షన్ పేమెంట్ ఆర్డర్, బ్యాంక్ పాస్ బుక్,మెడికల్ కార్డులోని వివరాలు, జీవిత భాగస్వామి కూడా ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైఫ్ సర్టిఫికెట్ పెన్షన్ కోసం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థకు, మెడికల్ కార్డ్ రెన్యూవల్ కొరకు సింగరేణికి సమర్పించాలి. ప్రస్తుతం ఇంటర్నెట్ కేంద్రాలు,మీ సేవ కేంద్రాల్లో, లేదా మొబైల్ లో ఆధార్ ఫేస్ ఆర్ డి, జీవన్ ప్రమాన్ యాప్ డౌన్ లోడ్ చేసుకొని సమర్పించవచ్చు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి సీఎంపిఎఫ్ అధికారులు కోల్ బెల్ట్ ప్రాంతాలు,వరంగల్, కరీంనగర్ హైదరాబాద్ లాంటి నగరాల్లో "డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్"(డి ఎల్.సి) శిబిరాలు నిర్వహిస్తున్నారు. నిరుడు దాదాపు 5 వేల మందికి పైగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించక పోవడంతో పెన్షన్ ఆగిపోవడం జరిగింది. ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా,శుభ కార్యక్రమంలో కలిసిన రిటైర్డ్ ఉద్యోగులకు తన మొబైల్ ఫోన్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించడంతో విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. అలాగే చాలా మంది నిరక్షరాసులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు జమ్మికుంట లాంటి గ్రామీణ నేపథ్యం కలిగిన పట్టణం చుట్టు ప్రక్కల గ్రామాల్లో నివసిస్తున్నారు.వారి సౌలభ్యం కోసమై సీఎంపిఎఫ్ అధికారులు జమ్మి కుంటలో కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్(డి ఎల్ సి)4.0 క్యాంప్ ఏర్పాటు చేస్తే ఇలాంటి క్యాంపులకు సార్థకతతో పాటు "సబ్ కాత్ సబ్ కా వికాస్" "ఆత్మ నిర్బర్" లాంటి నినాదాలు సఫలీకృతం అవుతాయని ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

## పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**నిర్మల్, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా బాసర మండలంలోని లాబ్ది, దొండాపూర్ మరియుటాక్లి ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న ఆకస్మికంగా సందర్శించారు. ఈ పాఠశాలల్లో విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల





ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, విద్యార్థుల తొలిమెట్టు సామర్థ్యాల ప్రగతి, పాఠశాల పరిసరాలు,



మధ్యాహ్న భోజనం, విద్యా కేలండర్ అమలు. మొదలగు అంశాలను స్వయంగా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మైసాజీ, జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్త లింబాద్రి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చోరికి గురైన ఫోన్లు భాధితులకు అప్పగింత

- జిల్లా పరిధిలో చోరికి గురైన 71 మొబైల్ ఫోన్లు
- సెకండ్ హ్యాండ్ మొబైల్స్ చోరీ ముఠాలను గుర్తించాలి




**నిర్మల్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశనుసారంగా నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సీఈఐఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 71మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 71 మొబైల్ ఫోన్లు (ఎనిమిది లక్షల యాభై రెండు వేల)విలువ గల ఫోన్లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సీఈఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్‌ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1806 ఫోన్లు సుమారుగా (రెండు కోట్ల పదహారు లక్షల డెబ్బై రెండు వేల) రూపాయల విలువ గల ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వినియోగదారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు.




సీఈఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహనకల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# 50 శాతం సబ్సిడీపై మామిడి కవర్లు

## – మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి.** మామిడిలో కాయ అభివృద్ధి చెందే దశలో పండు ఈగ మంగు తామర పురుగు ప్రభావం అధికంగా ఉండడం మరియు తెగుళ్ల ఆశించడం ద్వారా రైతుకు ఎక్కువగా నష్టం దీని నివారణకు కాయ నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు ఈ మామిడి కవర్లను తొడగడం ద్వారా కాయ యొక్క నాణ్యత మరియు సైజు పెరగడంతో పాటు కాయ అధిక రంగు కలిగి ఉ ండడం ద్వారా మార్కెట్లో సాధారణ ధర కంటే కొంతమేరకు అధిక ధర పలికే అవకాశం ఉంది. రైతులు కొల్లాపూర్ ఉద్యాన శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి అప్లికేషన్ చివరి తేదీ 15-11-25. రైతు జతపరచావలసిన డాక్యుమెంట్స్ భూమి పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ పాస్పోర్ట్ అన్ని మండలాల ఆఫీసులో సమర్పించాలి కొల్లాపూర్ డివిజన్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎం లక్ష్మణ్.అంతేకాకుండా ఈ మామిడి కవర్ పై నా జి ఐ వైర్ కాయ పై బాగానే పెడిసిల్ (కొమ్మ కాడికి)కి కట్టడం ద్వారా అకాల వర్షాలు మరియు గాలుల వీచిన కాయ కిందికి రాలకుండా కాపాడుతుంది క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మామిడి రైతులకు 50% సబ్సిడీపై మామిడి కాయలు కవర్లను ప్రభుత్వము అందిస్తుంది.

# మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్ స్కిల్స్



**కొల్లాపూర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి.** గ్రామీణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ పట్ల అవగాహన లేక అనేక ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారు రత్నగిరి ఫౌండేషన్ లాంటి సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ముందుకు వస్తే లక్షలాది బడుగు బలహీన విద్యార్థులకు ఉ పాధి అవకాశాలు. రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయం లో కంప్యూటర్ నేర్చుకునే విద్యార్థులతో మాట్లాడుతున్న తెలంగాణ అకాడమీ పర్ స్కిల్ అండ్ నాలెడ్జ్. టీ.ఎ.ఎస్.కె. అపీ ట్యూడే రీజనింగ్ ట్రైనర్ టి వెంకటేష్, విద్యార్థులకు కంప్యూటర్ల అవగాహన కల్పించారు. దీనితోపాటు మారుతున్న సాంకేతిక కాలానికి అనుగుణంగా కంప్యూటర్ పట్ల పూర్తిస్థాయిలో అవగాహన విద్యార్థులు పెంచుకొని అతి తక్కువ సమయంలోనే స్వయం ఉపాధిని పొందొచ్చు అనంతరం ఎలా ఇంటర్వ్యూస్ లలో రెస్యూమ్ ఎలా తయారు చేసుకోవాలో ప్రాథమిక విషయాల పట్ల అవగాహన విద్యార్థులకు కల్పించారు.కార్యక్రమంలో రత్నగిరి ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులు సాయిచరణ్,సురేష్ వారితో పాటు ఉన్నారు.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

## – మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 25 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, ఆర్మ్డ్ రిజర్వ్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ రక్తనిధి సహకా రంతో, జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. అలాగే వారికి పండ్లు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్ , సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి , ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి , మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ , ఆర్ఐలు శైలేందర్ , రామకృష్ణ , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

# మూసాపేట మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

## – ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రం తనిఖీ



**మహబూబ్ నగర్ నవంబర్ 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వరి ధాన్యం కొనుగోలు కు రైతులు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించి కొనుగోళ్లు సాఫీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మూసాపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామం, కొమ్మిరెడ్డి పల్లె గ్రామంలలో ఐ.కె.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను ఉపయోగించి చెత్త, తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని సూచించారు. నిర్ణీత తేమ శాతం,నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యానికి క్రమ పద్ధతి లో టోకెన్ లు అంద చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఏ రైతు మిల్లుకు రాకుండా చూడాలని ప్రతి రైతు బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని తొందరగా మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు.కొమ్మిరెడ్డి పల్లె గ్రామం ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ పనిచేసే విధానాన్ని పరిశీలించింది. మూసాపేట్ మండలంలో తిమ్మాపూర్ గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై ఉన్న వర్ణమాలను, సరళ పదాలను, ఏ బీ సీ లను. పిల్లలతో చదివించింది అక్కడున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ , విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించింది పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని. గ్రామం లో అంగన్వాడీ ని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు చారు లాగా ఉ ండడం వలన పప్పులో ఆకుకూర ఏంటిది.. పప్పు ఇంత పల్చగా ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు మంచి పోషకమైన ఆహారం అందించాలని పిల్లలకు, పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని, వారిని క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు కూర్చునేందుకు మ్యాట్ లు ఉన్నా ఉ పయోగించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్ వాడి ఆపరిశుభ్రంగా ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి. ఓ నర్సింహులు, తహశీల్దార్ రాజు నాయక్, మండల, గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు.

# పర్యాటక రంగానికి పెద్దపీట మంత్రి జూపల్లి








-
సోమశిల నుంచి శ్రీశైలం నీటి అలలపై లాంచ్ చూసినా
- ప్రకృతి అందాలు ఎక్కడ చూసినా
- నల్లమల వన్యప్రాణులు అడవి జంతువులు
- సంబర పడుతున్న పర్యాటకులు

**కొల్లాపూర్ నవంబరు 11 ప్రజా జ్యోతి.** శ్రీశైలం మల్లన్న స్వామి దర్శనానికి వెళుతున్న టూరిస్టులకు దట్టమైన అడవులలో కనిపించే జంతువులు చిరుతలు ఎలుగుబంటులు జింక దుప్పి ఇలా అనేక రకాల జంతువులను టూరిస్టులు తిలకిస్తూ ఆనందాలు వ్యక్తం తెలుగు రాష్ట్రాల మధ్య మరో టూరిస్ట్ స్పాట్ అందుబాటులోకి రానున్నది కృష్ణానది పై తెలంగాణ ఏపీ లను కలుపుతూ సోమశిల వద్ద కేబుల్ ఐకాన్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు గతంలోనే ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు లాగా తాజాగా కేంద్ర కీలక అప్డేట్ ఇచ్చింది కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రహదారి రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరి సమాచారం తెలంగాణలోని వివిధ జాతీయ రహదారుల పనులు గురించి రాష్ట్ర పర్యట శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కేంద్ర మంత్రిని కలిసి కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పై ఘట్కరికి వివరించారు త్వరలో అవసరమైన పనులను పూర్తి చేసి సెప్టెంబర్ నెల ఆఖరి లోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తున్నట్టు సమాచారం. కృష్ణా నదిపై తెలంగాణలోని సోమశిల ఏపీలోని సిద్దేశ్వరం గట్టుల మధ్య 1.08 కిలోమీటర్ల మేరకు ఐకాన్ బ్రిడ్జి నిర్మాణం తల పెట్టారు దేశంలో ఇప్పటికే ఉన్న తీగల వంతెనల కన్నా మెరుగ్గా ఈ ఐకాన్ కేబుల్ బ్రిడ్జిని నిర్మించేందుకు ఇప్పటికే కేంద్రం పలు నమూనాలను పరిశీలించింది అందులో నుంచి ఒక దానిని ఎంచుకొని ఆ తరహాలో బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం గతంలోనే ఇచ్చింది ఈ మార్గానికి ఇప్పటికే జాతీయ రహదారి నెంబర్ కూడా కేటాయించింది బ్రిడ్జి నిర్మాణం పనులు జాతీయ రహదారుల సంస్థ చేసుకున్నది ఈ మేరకు టెండర్ల ఆహ్వానిస్తున్నట్టు గట్కరి వెల్లడించారు. నిండుకుండలా కృష్ణమ్మ పరువల్లు తొక్కుతూ లాంచీలో టూరిస్టులు ప్రయాణం కొల్లాపూర్‌ను ఒకనాటి కోన్ పుస్తె కొల్లాపూర్ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ మాడల్ గా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. కొల్లాపూర్ నియోజక వర్గం నుంచి ఆరుసార్లు శాసనసభ్యుడుగా రెండు పర్యాలు మంత్రిగా పనిచేసిన ప్రస్తుత రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన నియోజకవర్గం లో సోమశిల నుంచి శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శన భాగ్యం కలిగించేందుకు ప్రజలకు కృష్ణా నది ఒడ్డున నీటి అలలపై 120 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అద్భుత ఘటం ప్రారంభించారు. సోమశిల నుంచి శ్రీశైలంకి దాదాపు 11 గంటల సమయం కృష్ణమ్మ పరవాళ్ళు తొక్కుతున్న కృష్ణానది నీటిపై పర్యాటకులు ప్రయాణం చేయడం తో పర్యాటకుల ఆనందం అవధులు లేకుండా పోయింది. ఆహ్లాదకరమైన ఆనందం ప్రకృతి అందాలు ఎక్కడ చూసినా నల్లమల్ల వన్యప్రాణులు అడవి జంతువులు, చెంచుపెంటలు గిరిజనలు నివసిస్తున్న ప్రాంతాలు కల్లారా చూసుకుంటూ నీటి అలలపై లాంచ్ లో ప్రయాణిస్తుంటే ఆ అనుభూతి చెప్పలేనిది రాష్ట్రంలో పర్యాటక శాఖను మంత్రి జూపల్లి కృష్ణారావు తన హయంలోని పర్యటక రంగానికి పెద్ద పీట వేస్తూ అనేక పర్యాటక కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటికే కొల్లాపూర్ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పయనిస్తున్న సందర్భంలో సోమశిల పుణ్యక్షేత్రం రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధి చెందింది ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం సోమశిల పర్యాటక కేంద్రంగా గుర్తిస్తూ అవసరమైన నిధులను పర్యటక రంగానికి విడుదల చేసింది. ఆ నిధులతో సోమశిల పుణ్యక్షేత్రంలో అనేక అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సోమశిల అంటేనే కొల్లాపూర్ చరిత్రలో ఒక మైలురాయి ఇప్పటికే ఈ ప్రాంతంలో సోమశిల సిద్దేశ్వరం సమీపంలో కృష్ణానది పై తీగల వంతెన ఐకాన్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ త్వరలోనే పనులు ప్రారంభిస్తుంది. 167 వ జాతీయ రహదారి ఈ ప్రాంతంలో సోమశిల వంతెన నిర్మాణం పూర్తి అయిన వెంటనే రాకపోకలు ప్రారంభం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు హైదరాబాద్ తిరుపతి వెళ్లడానికి దాదాపు 60 కిలోమీటర్ల దూరం తగ్గుతున్న నేపథ్యంలో ఈ జాతీయ రహదారి ఈ ప్రాంతంలో ఎంతో దోహదం చేస్తుంది. సోమశిల వంతెన పూర్తి అయిన వెంటనే కొల్లాపూర్ సస్యశ్యామలం కాబోతుందని చెప్పడంచెప్పడంలో సందేశం లేదు. సోమశిల నుంచి శ్రీశైలానికి ప్రారంభించిన లాంచ్ ప్రయాణం లో పెద్దలకు 2000 రూపాయలు చిన్న పిల్లలకు 1600 టికెట్ ధరలను నిర్ణయించారు. ఈ లాంచ్ ప్రయాణంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు టీ తో పాటు స్నాక్స్




అందిస్తున్నారు. ఈ జర్నీ ఎంతో అనుభూతిని కలిగిస్తూ ఇక్కడి ప్రాంత ప్రజలతోపాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి ఈ ప్రయాణం చేయడానికి తరలివస్తున్నారు. సోమశిల నుంచి శ్రీశైలం దైవదర్శనానికి లాంచ్ ప్రయాణాన్ని కల్పించిన పర్యటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు నియోజకవర్గంలోని ప్రజలు ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

# మద్దూరు మండలంలో వివిధ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## – రైతులు ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలి: పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు

## – దళారులను నమ్మి మోసపోవద్దు: మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు – సన్న రకం వరికి 500 బోనస్:మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్11:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఐకెపి గ్రామీణ పేదరిక నిర్మూలన సస్థ (సెర్ప్)ఆధ్వర్యంలో మంగళవారం రోజు మద్దూర్ మండలంలోని ఖాజీపూర్, చెన్నారెడ్డిపల్లి, రెనివట్ల, అప్పిరెడ్డిపల్లి, పల్లె గడ్డ తండా,దొరేపల్లి, మద్దూర్ తదితర గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం కృష్ణవేణి,కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది బీములు, పీఏసీఎస్ చెర్మాన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి కలిసి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు అన్నారు. ఈ సందర్భంగా నర్సిములు రఘుపతి రెడ్డి,మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని,ఐకెపి మహిళ సమైక్య ఏపియం కృష్ణ వేణి అన్నారు.మంగళవారం రోజు ఖాజీపూర్ గ్రామంలో మొదట వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఏ గ్రేడ్ ధాన్యం వరి ధర రూ.2389, సాధారణ వరి రకం ధర రూ.2369,సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, సి.చంద్రప్ప, వీరారెడ్డి, ఖాజీపూర్ వివోఏ కే.లాలప్ప,మద్దూర్ విఓఏ వెంకట్రాములు, విఓఎ కొరవొని రాములు, ముద్ది సుభాష్, సుకుమార్, ఏపిఎం కృష్ణవేణి, మహిళ సమైక్య అధ్యక్షురాలు సవిత, కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి కవిత, సిసి మాణిక్యప్ప, అకౌంటెంట్ పుష్ప, ఆపరేటర్ మొగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్షను విజయవంతం చెయ్యండి

• బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్ని కల్లో 42% రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకాశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టును న్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్షకు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సం ఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గోని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి





**పరకాల, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మంగళవారం వ్యవసాయ మార్కెట్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించడం ద్వారా అత్యధికంగా రైతులు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్నారు. రైతులు తమ పండించిన పంటను 17 తేమ శాతానికి మించకుండా ప్రభుత్వం ద్వారా కేటాయించబడినటు వంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మీరు అమ్ముకున్నట్లయితే సన్న వడ్లకు 2389 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2889 రూపాయలు డైరెక్ట్ గా మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్డీవో నారాయణ, పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి, పరకాల ట్రైనింగ్ ఎంపీడీవో విమల, పరకాల ఏపీవో ఇందిర, పరకాల ఎస్. హెచ్. ఓ.సిఐ క్రాంతి కుమార్, పరకాల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పరకాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, బుడిమే రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లల కుమార్, నోడల్ ఆఫీసర్ మతిన్ సుల్తాన్, పిఏసిఎస్ సెక్రెటరీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలును వేగవంతం చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల(మొక్కజొన్నల) కొనుగోళ్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ (పిఏసిఎస్)లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రంలోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వరి ధాన్యము కొనుగోలును ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసు కువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఎఫ్ఎస్‌సీఎస్ మార్ట్‌ను సందర్శించిన కలెక్టర్ :** ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే



వస్తువుల విక్రయాలను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లాలో పోడు భూముల కుంభకోణం..

◆ 22 మంది అరెస్టు..
◆ వెల్లడించిన డీసీపీ అంకిత్ కుమార్ ..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు.ప్రస్తుత కేసులో ప్రధాన నిందితుడు బెజ్జంకి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలితతో పరిచయం ఏర్పరచుకొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500 బోనస్, రూ.50 మిల్లింగ్ చార్జ్ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది.ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు, బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించాడు. టోకెన్ బుక్స్







నకిలీగా వ్రాసి, మండల ఏఈఓ, ఏఓ లాగిన్ ఐడీ ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24 లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది.

**నిందితుల లాభం ఇలా ఉంది :** బండ లలిత, చరణ్ సింగ్ ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున మొత్తం రూ.10.92 లక్షలు బెజ్జంకి శ్రీనివాస్ బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలు, తర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/ఎఫ్ లో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు.రూ.8 లక్షలు వెచ్చించి టాటా నెక్సాన్ (టీఎస్ 08 జేఆర్ 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్, ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశాడు. లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు. దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి. అదనంగా రూ.9.50 లక్షల నగదు,రూ.8 లక్షల విలువైన టాటా నెక్సాన్ కారు,ఆర్సీ, రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి.దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం చేయడం జరిగిందని డీసీపీ తెలిపారు.

# నవంబర్ 26 ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి భారీ ర్యాలీని విజయ వంతం చేయాలి

భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి

**ఏటూరునాగారం, నవంబర్ 11 ప్రజాజ్యోతి :** మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా నాయకులు కర్ని రమేష్ ఆధ్వర్యంలో నవంబర్ 26 న ములుగు జిల్లా కేంద్రం లో జరిగే భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ సన్నాహ సమావేశం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా అనంతరం నిర్వహించిన సమావేశంలో. ముఖ్య అతిధిగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు జన్ను రవి హాజరై మాట్లాడుతూ,భారత రాజ్యాంగం ప్రమాదం లో పడిందని, జస్టిస్ గావాయ్ పై దాడి, జై భీమ్ నినాదం పై అమిత్ షా చేసిన అనుచిత వాక్యాలు, కేంద్రం మంత్రి లలిత్ సింగ్ పేద వర్గాలపై చేసిన వాక్యాలు క్రిస్టియన్ మైనార్టీ, ముస్లిం లపై, దళితుల పై, మహిళల పై జరుగుతున్న దాడులన్నీ భారత రాజ్యాంగాన్ని తీసివేయడానికి చేస్తున్న కుట్రలు సొంకేతాలుగా భావిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు, పోరాటం రోజు రోజుకు పెరుగుతున్నదున భారత రాజ్యాంగన్ని పరిరక్షించే అన్ని రకాల శక్తులు,వివిధ



రాజకీయ పార్టీలు, బిసి.ఎస్ టి.ఎస్ సి.సంఘాలు, వామ పక్ష,ప్రజా సంఘాలు, మహాత్మా జ్యోతి రావుపూలే, డా.బి.ఆర్.అంబేద్కర్, కొమురం భీమ్ వారసులు, ఉద్యోగులు, విద్యార్థులు సకల జనులు ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలినీ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఏటూరునాగారం మండల ఇంచార్జీగా దుర్గం లక్ష్మి కాంత్ ను నియమించారు. ఈ కార్యక్రమానికి అతిదులుగా భారత రాజ్యాంగం పరిరక్షణ సమితి, జిల్లా నాయకులు అలవాలా రాజకుమార్, గుండాల రఘు, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివ, మాదిగ జాగృతి జిల్లా కార్యదర్శి వాసంపెల్లి సాంబశివరావు, అంబేద్కర్ సంఘం ములుగు డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ,మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి,, ఆదివాసీ సంఘం నాయకులు తాటి నీలాద్రి, చేరుకుల సుకెందర్, తాటి నాగేష్, సోనాప నరేందర్, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి,దళిత సంఘాల నాయకులు పరికి వేణు, యెంపెల్లి రాజు,పడిదల ప్రభు, సిలివేరు అన్నమయ్య, చప్పిడి రాంబాబు, కొండగొర్ల రాజేష్, అతుకూరి రాంబాబు, తిప్పనపెల్లి రమేష్, ఎల్లాస్వామి కావిరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జఫర్ గడ్ మండలంలో ఫారెస్ట్ కార్యాలయం ప్రారంభించాలి

కోరుకొప్పుల నాగేష్ గౌడ్ బిజెపి మండల అధ్యక్షులు



**జఫర్ గడ్ నవంబర్ 11 ప్రజాజ్యోతి :** జఫర్ గడ్ మండలం లో కొన్ని నెలలుగా మూగ జీవా లపైన క్రూర జంతువులు దాడులు చేస్తున్న సరైన చర్యలు లేవు ఇప్పటికే పదుల సంఖ్యలో జంతువుల ప్రాణాలు పోయిన చర్యలు శూన్యం ఫారెస్ట్ కార్యాలయం ను జఫర్ గడ్ మండలం కేంద్రం లో ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉంచాలి. జఫర్ గడ్ మండలంలో ఉన్న 21 గ్రామాలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలు అందులో దాదాపు చాలా కుటుంబాలు పశు సంపద పైన ఆధారపడీ జీవనం సాగిస్తున్నాయి. జఫర్ గడ్ పరిసర ప్రాంతాలలో ఎలుగుబంట్లు హైనాల సంచారం ఎక్కువ ఉండి పంట పొలాల దగ్గర ఉంటున్న పశు సంపద పైన దాడులు చేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయి. గుంపులు గుంపులు గా మండలంలో కోతులు తిరుగుతూ పంటలకు నష్టం కలిగిస్తు బాటసారుల ప్రయాణికుల పైన దాడులు చేస్తున్నాయి. వేరే దగ్గరి నుండి కోతులను తీసుకువచ్చి మా మండలం లో వదిలి వెళు నట్టు సమాచారం ఉన్న అధికారులు స్పందించడం లేదు. బయ్యన్న గుట్ట పరిసర ప్రాంతాలలో కోతుల కోసం ఒక పార్కు ఏర్పాటు చేసి పంట పొలాలను నాశనం చెయ్యకుండా వాటి రక్షణ కి ఏర్పాట్లు చేయాలి అని ఉన్నతాధికారులను కోరారు.

# టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ








**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ అధ్వర్యంలో మంగళవారం రోజున టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు స్వయంగా కిట్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) అందజేసినట్లు తెలిపారు. జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి ఇలాంటి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా టిబి నివారణాధికారి శ్రీమతి కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

– జాతీయ విద్య దినోత్సవం, మైనార్టీ వెల్ఫేర్ డే





**ఏటూరు నాగారం నవంబర్ 11 ప్రజాజ్యోతి :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు మంగళవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ వెల్ఫేర్ డే) కార్యక్రమంను చరిత్ర విభాగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, డి.నవీన్ అధ్యక్షత వహించి, జాతీయ విద్యా దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగ అధిపతి సి హెచ్. వెంకయ్య మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను, వారు చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ పిజ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్ జీవవేణి, రమేష్ రాజశేఖర్, శ్రీధర్ భావన, భాస్కర్, శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లివింగ్ గార్డ్ చర్చి 24వ వార్షికోత్సవ వేడుకలు



**ఏటూర్ నాగారం నవంబర్ 11 ప్రజాజ్యోతి :** లివింగ్ గార్డ్ చర్చి 24వ వార్షికోత్సవ వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. దైవజనులు సామేలు సందెవ సేవకురాలు విజయ సంఘ పెద్దలు వివిధ ప్రాంతాలకు చెందిన పాస్టర్లు అపోస్తలు. సంఘ పెద్దలు విశ్వాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభు యొక్క దేవుని వాక్యం చదివి వినిపించారు. పాస్టర్ సేవకురాలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లివింగ్ గార్డ్ చర్చి సంఘం పెద్దలు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించిన డిఆర్డిఏ మండల స్పెషల్ ఆఫీసర్, డిపిఎం వరలక్ష్మి



**రాయపర్తి నవంబర్ 11 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పెరిక వేడు, గట్టికల్లు, పానిష్ తండా గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం డిఆర్డిఏ మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఎం, వరలక్ష్మి అకస్మికంగా సందర్శించారు. సందర్భంగా ఆమె వరి ధాన్యం కొనుగోలను పరిశీలించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపీఎంఎస్ ను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలను కల్పించాలని తేమశాతం తక్కువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. ఇబ్బంది పెట్టొద్దని నిర్వాహకులకు సూచించారు. రైతులు మద్దతు ధరను పొందాలంటే దళారులను మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్ సిఏలు ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.


# చలో డిల్లీ ఆత్మ గౌరవ మహా ప్రదర్శన విజయవంతం చేయండి



**ఏటూర్ నాగారం నవంబర్ 11 ప్రజాజ్యోతి :** చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ నిరసన మహా ప్రదర్శన బహిరంగ సభ నవంబర్ 11న విజయవంతం చేయాలినీ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ పిలుపు నిచ్చారు. గత నెల 7వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సుప్రీంకోర్టు లో భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడి ముమ్మాటికీ భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా అణగారిన వర్గాల ప్రజలు ప్రజాస్వామిక మేధావులు అంబేద్కర్ రిస్టులు ఆలోచన చేయాలని అలాగే ఈనెల 17న ఢిల్లీ నగరంలో జరుగు అణగారిన ప్రజల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ దళిత ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులలో ధర్మం పేరు మీద నేటి రోజులలో మనుధర్మాన్ని రాజ్యంలోకి చెప్పించే కుట్ర జరుగుతుందని అట్టి కుట్రలతో ఉన్నటువంటి అరాచక శక్తులను ఈ దేశానికి ప్రమాదం ఉందని గ్రహించి ఈ దేశాన్ని దేశ రాజ్యాంగాన్ని కాపాడుకునేటువంటి కార్యాచరణలో ప్రతి భారతీయులు పాలుపంచుకొని దళితుల ఆత్మగౌరవ మహాసభ బహిరంగ సభను విజయవంతం చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఎంపెల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ ఏటూరు నాగారం మండల అధ్యక్షులు ఏం పెల్లి జాషువా మాదిగ శంకరాజు పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఆతుకూరి బిక్షపతి మాదిగ మాదిగ దండోరా అనుబంధ విభాగం మాదిగ యువసేన ఏటూర్ నాగారం మండల నాయకులు మల్లేపాక నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పూర్తి వివరాలు యూడైస్లో పొందుపరచాలి





**ప్రజాజ్యోతి–మొగుళ్ళ పల్లి (నవంబర్ 11) :** పాఠశాలల్లో ఉన్న అన్ని వసతులు నిజనిర్ధారణ చేసుకుని యూ డైస్లో తప్పనిసరి పొందుపరచాలని ఏ ఎమ్ ఓ పింగిళి విజయపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కుమారస్వామి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన యూ డైస్ ప్లస్ శిక్షణ కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఏఎంవో విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు యుడైస్ ఆయువుపట్టు లాంటిదని, యుడైస్ ఆధారణంగానే విద్యార్థులకు సంక్షేమ పథకాలు, పాఠశాల నిధులు, ఉపాధ్యాయుల నియమకాలు, పదోన్నతులు, బదిలీలతో పాటు పాఠశాల పూర్తిస్థాయి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా వేణు, రాములు, వసంత వ్యవహరించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎమ్ఐఎస్ చంద్రమౌళి, సీఆర్పీలు శ్రీనివాస్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం !

**రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు**
**జాతీయ లోక్-అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి**

**గుండాల నవంబర్ 11( ప్రజా జ్యోతి):**
రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసుల్లో కక్షిదారులు రాజీపడవచ్చు క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దు కోవడానికి రాజీమార్గమే. రాజమార్గం కనుక నవంబర్ 15న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని గుండాల మండల ఎస్సై తేజం



రెడ్డి తెలిపారు. నవనబర్ 15న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను ఉద్దేశించి ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు, పట్టింపులకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని,మండల వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్ - అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదావుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాద్యతగా వ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చేసుకోవాలన్నారు.జాతీయ లోక్-అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని తెలిపారు.

## పశువైద్యాధికారిని నియమించాలంటూ నిరసన

**మఠంపల్లి నవంబర్11 (ప్రజాజ్యోతి)**
సూర్యాపేట జిల్లా పెదవీడు గ్రామంలో ఉన్న పశువైద్యాశాలలో వైద్యాధికారి లేక రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పశువైద్యాధికారిని నియమించాలని పెదవీడు మాజీ



ఎంపిటిసి కుందూరు వెంకట రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం ఆయన మాజీ ఉపసర్పంచ్ వేముల పిచ్చయ్య,రైతులతో కలసి పశు వైద్యశాల ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో 80% పాడి పంటల మీదనే జీవించడం జరుగుతున్నది.ఇక్కడ పశువైద్యాలశాలలో కనీసం కాంపౌండ్ కూడా లేని పరిస్థితి ఈమధ్య గాలి సూదులు వేశారని అవి 30 శాతం మాత్రమే సూదులు వేయడం జరిగిందన్నారు.ఇంకా 70శాతం దీనివల్ల పాడి రైతుల చాలా ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వంలో ఎస్సీఎల్ సహకారంతో ఒక కాంపౌండర్ ని ఇవ్వడం జరిగినది.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కాంపౌండర్ కూడా తీసివేశరన్నారు.లోకల్ నాయకులు కాంట్రాక్టులు తప్ప మంత్రి కమీషన్లు వచ్చే కాంట్రాక్టర్లు తప్ప గ్రామాలలో పాడి పంట రైతులను చాలా ఇబ్బందులను గురి చేస్తున్నారని ఆరోపించారు.ఈ ప్రభుత్వంలో పెదవీడు గ్రామం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వేముల పిచ్చయ్య,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పందిరి గోపిరెడ్డి, మాజీ వార్డు నెంబర్ నబి, బిజెపి గ్రామ అధ్యక్షుడు సాముల నరసింహారెడ్డి, నాయకులు వీరారెడ్డి,మన్యం కర్ణ వీరారెడ్డి,పాశం మధుసూదన్ రెడ్డి,హజార్ పాల్గొన్నారు.

## దేవరకొండ ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక

దేవరకొండ, నవంబర్ 11(ప్రజా జ్యోతి )
దేవరకొండలో మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)





నూతన నగర కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన నగర కార్యదర్శిగా పగిళ్ల విక్రమ్ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయంధర్ పాల్గొని మాట్లాడుతూ "జాతీయ పునర్నిర్మాణం అనేది కేవలం ప్రభుత్వ విధానాలతో సాధ్యం కాదు. ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరణ ద్వారా దేశం కోసం కృషి చేసినప్పుడే అది సాధ్యమవుతుంది. అదే ఏబీవీపీ సంకల్పం" అని అన్నారు. నూతనంగా కమిటీలో ఎన్నికైన వారు నూతన దేవరకొండ నగర కార్యదర్శిగా పగిళ్ల విక్రమ్ జాయింట్ సెక్రెటరీగాహొయిలమల హేమ సుందర్, జి శివరామ రాజు, కె సునీత రాథోడ్, యు ప్రవళిక వైస్ ప్రెసిడెంట్ గా ఆర్ సంధ్య, అలేఖ్య, ఆర్ అరవింద్, జి అరవింద్ నగర్ గర్ల్స్ కన్వీనర్ తోట అంకిత, గర్ల్స్ కో కన్వీనర్ వస్కుల కావ్య, ఆర్ మౌనిక నగర సోషల్ మీడియా కన్వీనర్ ఎస్ బన్నీ స్టూడెంట్ ఫస్ట్ డెవలప్మెంట్ కన్వీనర్ ఏ శివ, సిద్దు స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ ఎన్ వరుణ్, వినోద్ నగర కార్యవర్గ సభ్యులు పి రామ్, హనుమంత్, నరసింహ, కిరణ్ కుమార్, సంతోష్, మనీ, గాయత్రి, సౌజన్య, కీర్తన, సునీత, సంధ్య, మౌనిక తదితరులను ఎన్నుకోవడం జరిగింది నూతన నగర కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్, ఐత రాజు కొండల్, భరత్, ఈశ్వర్ సహా పలువురు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి..

## గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం

దేవరకొండ, నవంబర్ 11(ప్రజా జ్యోతి )
దేవరకొండ ప్రాంతం చారిత్రకంగా, భౌగోళి కంగా, సాంస్కృతికంగా మరియు సామాజికంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని, అయినప్పటికీ అభివృద్ధి పరంగా తీవ్ర వెనుకబాటుతనం కొనసాగుతుందని గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురాం నాయక్ తెలిపారు. దేవరకొండను తక్షణమే స్వతంత్ర జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆయన పత్రికా సమావేశంలో డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ, దేవరకొండ ఖిల్లా చారిత్రకంగా పద్మరాజుల పాలనలో పరిపాలనా, సైనిక మరియు సాంస్కృతిక కేంద్రంగా నిలిచిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిహ్నంలో ఉన్న పూర్ణకుంభం కూడా దేవరకొండ ఖిల్లా నుంచే తీసుకెళ్లబడిందని చారిత్రక వాస్తవాన్ని గుర్తు చేశారు. ఆయన అభిప్రాయంలో, ఈ ప్రాంతానికి చారిత్రక గుర్తింపు ఉన్నప్పటికీ ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు సరైన స్థాయిలో చేరలేకపోయాయి. దేవరకొండ మరియు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రధాన సమస్యలను ఆయన వివరించారు:ఉన్నత విద్యా సదుపాయాలు తక్కువప్రభుత్వ వైద్య వ్యవస్థ బలహీనంగా ఉందిఆడపిల్లల విద్య, రక్షణ సమస్యలు ఇప్పటికీ తీవ్రముగా ఉన్నాయిగిరిజన గ్రామాల్లో త్రాగునీరు, రవాణా, ఉపాధి, వసతి వంటి కనీస వసతులు అందుబాటులో లేవుజిల్లా స్థాయి కార్యాలయాలు లేకపోవడంతో ప్రజలు చిన్న పనులకైనా దూర పట్టణాలకు వెళ్లాల్సి వస్తోంది"దేవరకొండ జిల్లాగా రూపుదిద్దుకుంటే పరిపాలన ప్రజలకు దగ్గరవుతుంది. అభివృద్ధి అన్ని గ్రామాల వరకూ సులభంగా చేరుతుంది. ఇది ప్రాంత ప్రజల



హక్కు మరియు సామాజిక న్యాయానికి కీలకమైన అంశం" అని బాబురాం నాయక్ పేర్కొన్నారు.అదనంగా ఆయన తెలిపారు: "ప్రస్తుతం దేవరకొండ నుండి జిల్లా కేంద్రం నల్లగొండకు వెళ్లాలంటే దాదాపు 160 కిలోమీటర్లు ప్రయాణించాలి. అదే విధంగా డిండి మండలం ప్రజలు నల్లగొండకు చేరుకోవాలంటే సుమారు 130 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. ఈ విస్తారమైన దూరాల మధ్యలో ప్రజలకు సహాయపడే ఏ 'భోగి' కేంద్రం లేదా ఉప పరిపాలనా కేంద్రం లేదు. దీంతో ప్రజలు ప్రతీ చిన్న ప్రభుత్వ పనికీ పెద్ద ఖర్చు, సమయం వెచ్చించాల్సి వస్తోంది. దేవరకొండను జిల్లాగా చేస్తే ఈ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది, ప్రజలకు అన్ని విధాలుగా సౌకర్యాలు సమృద్ధిగా అందుతాయి" అని ఆయన స్పష్టం చేశారు."మా డిమాండ్‌ను న్యాయబద్ధంగా, రాజ్యాంగపరంగా సాధించుకుంటాం. త్వరలో ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ నేతలు మరియు జాతీయ పార్టీలకు అధికారిక ప్రతినిధి పత్రం సమర్పిస్తాము. ప్రభుత్వం స్పందించే వరకు దేవరకొండ జిల్లాకు సంబంధించిన ఉద్యమం కొనసాగిస్తాం" అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేతావత్ మహేందర్, కోర్ర మకట్‌లాల్, రామావత్ సాయి, కట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం జీవితం నేటి యువతకు ఆదర్శనీయం

### విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు కృషి

**తుంగతుర్తి, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):** విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి దేశాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు




మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో భారత దేశ మొదటి విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... విద్య ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన మేధావి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ కేవలం ఒక స్వాతంత్ర సమరయోధుడి కాక గొప్ప విద్యావేత్త పండితుడు మానవతావాది అని ఆయన చేసిన సేవలు ఈ తరానికి స్ఫూర్తి దాయకం అని అన్నారు.ఆయన దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. దేశంలో ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటు తో పాటు విద్యా వ్యవస్థ లో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టాడని కృషి చేయడంతో పాటు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని అన్నారు. భారత జాతీయ వాదం కోసం హిందూ ముస్లిం ఐక్యత కోసం కృషి చేశాడని అన్నారు, భారతదేశ విభజనను వ్యతిరేకించాడని అన్నారు. విద్యా వ్యవస్థలో క్రమశిక్షణతో మంచి ఆలోచనలతో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారని అన్నారు.ఆయన స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు నడవాలని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎండీ నసీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలోని విద్యావ్యవస్థను తీర్చి దిద్దిన వ్యక్తి మంచి పరిపాలన దక్షుడు అని అన్నారు, మైనార్టీ విద్యార్థుల కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ముస్లింల విద్య కోసం అనేక



విశ్వవిద్యాలయం స్థాపించాడని అన్నారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ఈ మేరకు పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు తన వంతుగా పరీక్షా ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ సెక్యూరిటీ గార్డు అవార్డు పొందిన జానీ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ మొహమ్మద్ అహద్, కళాశాల, పాఠశాల సమన్వయకర్తలు రమేష్, ఎస్ కే హబీబ్ భాష తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- **కొర్రీలు పెడితే చర్యలు తీసుకుంటాం**
- **సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**
- **పలు రైస్ మిల్లుల్లో కొనుగోలు తీరు పరిశీలన**

**మిర్యాలగూడ,నవంబర్ 11, ( ప్రజాజ్యోతి ):** రైతులు తీసుకువచ్చిన అన్ని రకాల ధాన్యంను మిల్లర్లు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా తగిన మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, ఇబ్బంది పెట్టొద్దని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మిల్లర్లను కోరారు. మంగళవారం మిర్యాల గూడ లోని పలు రైస్ మిల్లులను రెవిన్యూ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. స్వయంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలులో సమస్య లను, ఇతర సమస్యలపై వివరాలడిగి తెలుసు కున్నారు.అనంతరం సూర్య రైస్ మిల్లు లో





ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా రైతులు పడిన ఇబ్బందులను గమనించామని, అలాంటి ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు తగు ప్రణాళికను రూపొందించి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేపడుతున్నట్లుతెలిపారు. మిర్యాలగూడ లో గల అన్ని మిల్లులను వాట్సప్ ద్వారా అనుసంధానం చేసి ఏ మిల్లులో అయితే రద్దీ తక్కువగా ఉంటుందో ఆ మిల్లులకుధాన్యమును తరలించే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అదేవిధంగా మిల్లుకు ధాన్యముతో వచ్చిన రైతుకు తగ సౌకర్యాలను, సదుపాయాలనుకల్పించాలని మిల్లు యాజమాన్యా లకు సూచించారు. ప్రస్తుతం రోజుకు 6వేల ట్రాక్టర్లు ధాన్యంతో ఆయా మిల్లులకు వస్తున్నాయని పోలీస్, రెవెన్యూ సహకారంతో ఏ ట్రాక్టర్ రోడ్లపై నిలవనీయకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగనీయకుండా అన్ని చర్యలుతీసుకుంటు న్నామన్నారు. రానున్న పది రోజుల్లో రోజుకు పదివేల టాక్టర్లు వచ్చే అవకాశం ఉన్నందున మెరుగైన రీతిలో రైతులకు సర్వీస్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదు లు రాకుండా చూసుకో వలసిన బాధ్యత ఆయా మిల్లులపై ఉన్నందున ప్రతి రైతుతో మర్యాదగా ప్రవర్తిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుండి ఎలాంటి ధాన్యం కొనుగోలుకు అనుమతులు ఇవ్వలేదని అక్కడి నుండి ధాన్యం తెలంగాణలోకి రానివ్వకుండా తమ పరిధిలోని వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద చెక్పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నామ న్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాల గూడలో ప్రస్తుతం 150 మిల్లుల ద్వారా ఇప్పటి వరకు మూడు లక్షల టన్నుల ధాన్యమును కొనుగోలు చేయగా,ఇంకా దాదాపు నాలుగు లక్షల టన్నుల వరకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు.రైతులు తీసుకొచ్చే ధాన్యమును పూర్తిస్థాయి లో కొనుగోలు చేయడానికి మిల్లర్స్ అంతా సిద్ధంగా ఉన్నామ న్నారు.
అయితే రైతు ధాన్యమును తీసుకొచ్చే ముందు తాలు,మట్టి,గడ్డి పోచలు లేకుండా హార్వెస్టింగ్ చేసే సమయంలో తగు జాగ్రత్త లు తీసుకొని వస్తే చక్కటి మద్దతు ధర అందిస్తామని తెలిపారు.
ఈసమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. వెంకటరమణ చౌదరి, తాహసీల్దార్ సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు టీవీలకు, ఫోన్ లకు దూరంగా ఉండాలి

**గణిత ఉపాధ్యాయుడుగా "కలెక్టర్"**

**విద్యార్థులతో కలిసి విద్యార్థిగా మారిన కలెక్టర్...**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసి జిల్లా కలెక్టర్...**

**పాఠశాల వసతులపై ఆరా?.**

**టాయిలెట్ లు నిర్మించడంతో పాటు, పాఠశాలలో నీటి సరఫరా ఏర్పాటు**

**పదిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 200 విద్యార్థులకు సైకిల్స్ బహుమతి**

**కలెక్టర్ హనుమంత రావు**

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)**



పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఇప్పటి నుండి టీవీలకు, ఫోన్ లకు దూరంగా ఉ ంటూ వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అవ్వాలని కలెక్టర్ హనుమంత రావు సూచించారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న



భోజనం అమలులో భాగంగా మంగళవారం బడిబాట కార్యక్రమంలో ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా భూదాన్ పోచంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనంలో విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారా? లేదా అని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తానొక జిల్లా కలెక్టర్ అనే భావన లేకుండా విద్యార్థులతో కలిసి తాను విద్యార్థిగా వారితో కలిసి క్యూలైన్ లో నిల్చొని విద్యార్థిలతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అలాగే విద్యార్థులను స్కూల్ లో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. కొందరు విద్యార్థులు సరిపోను టాయిలెట్ సరిగా లేవని కలెక్టర్ కు చెప్పడం జరిగింది.
అలాగే నీటి సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపడంతో కొత్త టాయిలెట్ లు నిర్మించడంతో పాటు, పాఠశాలలో అన్నింటికి నీటి సరఫరా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.
అనంతరం పదవ తరగతి విద్యార్థులకు గణిత సబ్జెక్టును కలెక్టర్ బోధించారు. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలంటే విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో అర్థం అయ్యేలా వివరించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 200 మందికి సైకిల్స్ బహుమతి ఇవ్వడంతో పాటు వారీ తల్లిదండ్రులకు సన్మానించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే స్కూల్ లో వాచ్ మెన్ లేక ఇటీవల అపరిచిత వ్యక్తులు పాఠశాలకి వచ్చి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది. వెంటనే సంబంధిత చౌటుప్పల్ ఏసిపి కి ఫోన్ చేసి రోజు స్కూల్ కి పెట్రోలింగ్ కోసం పోలీసులను పంపించాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భర్త ఆచూకీ కొరకు ప్రవాస ప్రజావాణికి భార్య పిర్యాదు





**కమ్మర్‌పల్లి నవంబర్ 11,ప్రజా జ్యోతి.** గత 25 రోజుల నుండి కువైట్లో నా యొక్క భర్త భూక్య ఈశ్వర్ కమ్మ ర్ పల్లి మండలం హస కొత్తూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఆచూకీ కనిపించడం లేదని ఆయన భార్య భుఖ్య సుగుణ మంగళవారం హైదరాబాద్ ప్రవాస ప్రజావాణి ఇంచార్జ్, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మను భీమ్ రెడ్డినీకలిసి విన్నవించడం జరిగింది 15 సంవత్సరాల నుండి బతుకుతెరువు కోసం పని చేసుకుంటూ రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి మన దేశానికి వచ్చి పోయేవాడు అలాగే ఈసారి కూడా వస్తున్నా అని చెప్పినాడు కానీ 25 రోజుల నుండి ఫోన్ పనిచేయడం లేదు అతని ఆచూకీ తెలియడం లేదు కావున నా భర్తను ఎలాగైనా ఆచూకీ కనుగొని కువైట్ నుండి మన దేశానికి రప్పించవలసిందిగా రేవంత్ రెడ్డి కి విన్నవించడమైనది చిన్నారెడ్డి అక్కడ ఉన్న సంబంధిత ఐఏఎస్ ఆఫీసర్ తో మాట్లాడి మన దేశ ఎంబసీకి సమాచారం ఇచ్చి మనదేశానికి రప్పియవలసిందిగా కోరడమైనది కార్యక్రమంలో గల్ఫ్ ప్రవాస సంఘం సభ్యులు సురేందర్ మరియు కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేలా ప్రవీణ్ పాల్గొన్నారు

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ జన్మదినం





**నిజామాబాద్ రూరల్: నవంబర్, 11 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ లో మంగళవారం డైరెక్టర్ మైనారిటీ సెల్ డా. అబ్దుల్ ఖవి ఆధ్వర్యంలో "విద్యా దినోత్సవం" ఘనంగా జరిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హిందీ విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు డా. మహమ్మద్ జమీల్ అహ్మద్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆదర్శ స్వాతంత్ర సమరయోధుడు అబుల్ కలాం ఆజాద్ జన్మ దినోత్సవం రోజున విద్యా దినోత్సవం జరుప బడుతుందని తెలిపారు. అబుల్ కలాం ఆజాద్ మక్కా లో జన్మించారని, వారి విద్యాభ్యాసం కలకత్తా లో జరిగిందనీ, స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. అతను ఉర్దూ భాషలో " అల్ హిలాల్" పత్రికకు సంపాదకత్వం వహించి ప్రజల్లో దేశ భక్తి భావం పెంపొందించారని , సమసమాజ స్థాపనకు తోడ్పడ్డారని, దేశంలో ప్రముఖ విద్యా సంస్థలైనా యూ జీ సి, ఐ ఐ టీ లను స్థాపించారని తెలిపారు. ప్రజల ఐక్యత కు పాటు పడ్డారని,అతను వ్రాసిన ప్రముఖ గ్రంథం"ఇండియా విన్స్ ఫ్రీడం" అని తెలిపారు. మైనారిటీ సెల్ డైరెక్టర్ డా. అబ్దుల్ ఖవి మాట్లాడుతూ.. విద్యార్థులు మౌలానా ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాలని, మానవవిలువలను పెంపొందించుకుని సమాజ సేవకు తోడ్పడాలని తెలిపారు. ఆత్మీయ అతిథి గా హాజరైన ఆచార్య కనకయ్య మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్య పోరాటం లో ఎనలేని కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆచార్య. లావణ్య, వైస్ ప్రిన్సిపల్ డా.లక్ష్మణ్ చక్రవర్తి, ఆచార్య ఖురేషి, ఆచార్య రవీందర్ రెడ్డి, డా హలీం ఖాన్,డా రమణా చారి , డా . అశోక్, శ్రీనివాస్,డా జలంధర్,ఉర్దూ, హిందీ, తెలుగు, ఆంగ్లం భాషల విద్యార్థులు, విద్యార్థి నాయకుడు శ్రీ శైలం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడకం నిషేధం బ్రెస్ట్ క్యాన్సర్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 11 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో డ్రగ్స్ వాడక నిషేధం, బెస్ట్ క్యాన్సర్ పైన అవగాహన సదస్సు నిర్వహించిన ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అరవింద్. యువత భవిష్యత్తు రక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మెడికల్ ఆఫీసర్స్ అరవింద్, ప్రణవి విచ్చేసి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వాటి వాడకం వల్ల ఎదురయ్యే చట్టపరమైన పరిణామాల గురించి వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచివారి సహవాసం, క్రీడలు, పుస్తకాలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా మాదకద్రవ్యాల ఆకర్షణకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఆరోగ్యం పై చైతన్యంగా ఉండాలని, సిగ్గుపడకుండా వైద్య సలహాలు తీసుకోవడం అవసరమని సూచించారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఆడపిల్లలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన మెడికల్ ఆఫీసర్ ప్రణవి మాట్లాడుతూ.. బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతుంది. క్రమం తప్పకుండా తన శరీరంలో మార్పులను గమనించడం, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మరియు వైద్య పరీక్షలు చాలా ముఖ్యం" అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. బాలికలు ఆరోగ్యంపై చైతన్యంగా ఉండాలని, సిగ్గు పడకుండా వైద్య సలహా తీసుకోవడం అవసరమని సూచించారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి, ఆరోగ్య రక్షణపై అవగాహనపెంపొందించుకున్నారు. కార్యక్రమం ముగింపులో అందరికీ బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన పత్రికలు పంపిణీ చేయబడాయి. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరవింద్, ప్రణవి, సూపర్వైజర్ మాండోదరి, రమేష్, ఏఎన్ఎం స్వరూప, ఆశ వర్కర్, ప్రధాన ఉపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి, ఉప ప్రధానోపాధ్యాయులు సౌమిత్రి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మందికి జైలు 25 మందికి జరిమానా

– నిజాంబాద్ సిపిపి సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ రూరల్: నవంబర్, 11 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశానుసారంతో నిజామాబాద్ డివిజన్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 45 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడ్డారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో పోలీస్ స్టేషన్ల వారీగా త్రీ టౌన్ 1, ఫోర్త్ టౌన్ 2, నవీపేట్ 2, మాక్లూర్ 1, రూరల్ 2 మోపాల్ 3, డిచ్పల్లి 1, ఇందల్వాయి 2, జక్రాన్పల్లి 2, సిరికొండ 4, వీరికి 2,3,4,7 రోజుల జైలు శిక్ష. నూర్జహాన్ బేగం స్పెషల్ జ్యుడీషియల్ రెండవ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. 25 మందికి 2 లక్షల 32 వేల రూపాయల జరిమానాలు విధించారు. నూతనంగా వచ్చిన చట్టాల ప్రకారం తాగి వాహనాలు నడిపిన వారికి ప్రభుత్వం భారీగా జరిమానాలను జైలు శిక్షలను పెంచిందని అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎల్ రాజా వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి. పోలీసు వారు వాహనాన్ని తనిఖీ చేసినప్పుడు బండి కాగితాలు చూపించాలి. పోలీస్ ఆజ్ఞలను తూచా తప్పకుండా పాటించాలని చట్టానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే కట్టిన చర్యలు తప్పవని వాహనదారులను హెచ్చరించారు.

## కోనాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు





**కమ్మర్‌పల్లి నవంబర్ 11,ప్రజా జ్యోతి.** ఆర్‌బియస్ కే పథకంలో భాగంగా కమ్మర్ పల్లి మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ కంతి రాజేందర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన సదస్సులో మాట్లాడుతూ విద్యార్థులు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోర్తాడ్‌లో అబ్దుల్ కలాం ఆజాద్ 137 జయంతి



**మోర్తాడ్ నవంబర్ 11(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద డిఎస్ ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ కలాంఆజాద్ 137 జయంతి మంగళవారం జాతీయ విద్య దినోత్సవం ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి భారతరత్న గ్రహీత లౌకికవాది అందరికీ సమానంగా అందించబడిన సామాజిక న్యాయంలౌకిక భారతదేశము నిర్మించబడుతున్నది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎంరాజారాం ఉపాధ్యక్షులు కాశీరాం ప్రధానకార్యదర్శి జాంబవచమార్ బీసీ సంఘం ఉపాధ్యక్షులు దశరథ్ కార్యవర్గ సభ్యులు అవినాష్ చమార్ అనిరుద్ చమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ టైం టేబుల్ విడుదల




తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ- సీ బీ సీ ఎస్- ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) మరియు రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (బ్యాక్ల్ గ్స్) డిగ్రీ టైం టేబుల్ విడుదల చేయడం జరిగింది (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌లు) థియరీ పరీక్షలు %- %నవంబర్ 20, 2025 నుంచి ప్రారంభమవుతాయిఅని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కే సంపత్ కుమార్ ప్రెస్ నోట్ లో తెలిపారు. పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని అన్నారు.

## ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు





**ఇందల్వాయి, నవంబర్ 11,( ప్రజా జ్యోతి న్యూస్ ):** మండల కేంద్రంలోని ఇందల్వాయి రేంజ్ పరిధిలో గన్నారం బీట్ యందు గల మేఘ్యానాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ని అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ను ధ్వంసం చేసి అటవీ భూమిని చదును చేస్తున్నా వారి పై పిడి యాక్టు కేసులు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించబడనున్నట్లు అటవీ రేంజ్ అధికారి రవి మోహన్ బట్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ భూమిలోని అక్రమంగా ప్లాంటేషన్ నందు చెట్లు నరికి అట్టి భూమిని చదును చేస్తున్న క్రమంలో మేఘ్య నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని తిరుమలయ్య తండాకు చెందిన కొందరు వ్యక్తులు అటవీ భూమిలోని ప్లాంటేషన్ నందు చెట్లను నరికి వేసి భూమిని కబ్జా చేస్తున్న తరుణంలో తిరుమలయ్య తాండకు చెందిన బాబు సింగ్, దర్ సింగ్, సురేందర్, అమీనా, గోప్య రాములు, హిరామన్,హిరమన్, బస్య, పూర్యా నాయక్, వారిపై కేసులు నమోదు చేసినట్టు అయన తెలిపారు. ఎవరైనా అడవి భూములను కబ్జా చేసిన కలపను స్మగ్లింగ్ చేసిన కఠిన చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం

– మంగళవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు.



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11. (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ రవితేజ, మైనారిటీ సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి జయరాజ్, డీ.పి.ఆర్.ఓ తిరుమల, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఈరోజే భారతదేశపు తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం కూడా అని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్. ఆయన "మౌలానా ఆజాద్" గా ప్రసిద్ధి చెందారు. భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన ఆయన గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, 1940లో రామ్‌ఘర్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు. స్వాతంత్ర్యం అనంతరం 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యా మంత్రిగా పనిచేసి, భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఆయన ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి), ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిఎస్) వంటి ప్రధాన విద్యా, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటయ్యాయి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1992లో మరణానంతరం భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించబడ్డారని కలెక్టర్ పేర్కొన్నారు.

## 78 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు


– సకాలంలో గర్భిణీ స్త్రీకి ఓ పాజిటివ్ రక్తం అందజేత
– రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 11. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలు రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణి స్త్రీకి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవా రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 78 వ సారి కే బి సి రక్త అనేది కేంద్రంలో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ఉద్దేశంతో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 25వేల యూనిట్లపైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని,ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని అందజేయాలని ఉద్దేశంతో 2023 వ సంవత్సరం నుండి మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ 4,500 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి రక్తదానానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## నాగిరెడ్డి పేట సూపరిండెంట్‌గా ప్రవీణ్ కుమార్

– బాధ్యతలు స్వీకరణ



**నాగిరెడ్డి పేట్,నవంబర్ 11(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ గా ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. దింతో మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సూపరిండెంట్ గా విధులు నిర్వహించిన వినోద్ కుమార్ నిజామాబాద్ కు బదిలీపై కావడంతో గత పది నెలలుగా ఈ పోస్ట్ కాళీగా ఉంది. దింతో జిల్లా ఉన్నతాధికారులు నిజాంసాగర్ మండలపరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు ప్రవీణ్ కుమార్ పదోన్నతిగా కల్పిస్తూ సూపరిండెంట్ గా నియమించడంతో పదవి బాధ్యతలు చేపట్టారు. సూపరిండెంట్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ను ఎంపీడీఓ లలితా కుమారితో పాటు సిబ్బంది శాలువాతో సన్మానించారు.

## బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

### – మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ హెచ్చరిక





**సిద్ధిపేట రూరల్ , నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** బహిరంగ ప్రాంతాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో కమిషనర్ అశ్రిత్ కుమార్ మంగళవారం ఉదయం ఆకస్మిక పర్యటనలు నిర్వహించారు. ప్రజల సౌకర్యం, పరిశుభ్రత, పార్కుల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఉదయాన్నే కోమటి చెరువు ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, రోజూ పెద్ద సంఖ్యలో సందర్శకులు వస్తున్నందున చెరువు నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.డైనోసార్ పార్క్‌లో విద్యుత్ తీగలు బయటకు కనిపించడం గమనించిన కమిషనర్ వెంటనే వాటిని సరిచేయాలని ఆదేశించారు.టూరిజం శాఖ కంట్రోల్ రూమ్ సమీపంలో కూడా చెల్లాచెదురుగా ఉన్న తీగలను సక్రమంగా అమర్చాలని సూచించారు.కోమటి చెరువు పక్కన మహిళల ఆర్థిక సాధికారత కోసం ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి క్యాంటీన్ స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.హౌసింగ్ బోర్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యపై వచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ నేరుగా వెళ్లి పరిశీలించారు. సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ ఏఈఈ పృథ్వీకి ఆదేశాలు జారీ చేశారు.పురపాలక సంఘ కార్యాలయంలో వనమహోత్సవం సిబ్బంది హాజరును ఆడిట్ చేశారు. పట్టణంలోని డివైడర్లను శుభ్రంగా ఉంచి గడ్డి, చీదును తొలగించాలని సూచించారు. హౌసింగ్ బోర్డులోని డిఆర్ సిసి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పర్యటనలో భాగంగా కోమటి చెరువు బ్రిడ్జి వద్ద చిరంజీవి అనే వ్యక్తి చెత్తను జాలి పైనుంచి వేస్తుండగా గుర్తించిన కమిషనర్ అతడిని ఆపి మందలించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దని పునరుద్ఘాటిస్తూ, నియమాలు ఉల్లంఘించినందుకు 1500 రూపాయలను జరిమానా విధించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేత



**సిద్ధిపేట అర్బన్ , నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే , దొంగతనానికి గురైతే వెంటనే సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సిఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకుని బాధితులకు మంగళవారం తిరిగి అప్పగించారు. ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ కడమంచి కవిత, ముద్రటి చరణ్, లక్ష్మి, రవి ప్రసాద్, షాదుల్లా అనే వ్యక్తులు నెల రోజుల క్రితం తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారని తెలిపారు. సిఈఐఆర్ ట్రాకింగ్ సహాయంతో ఫోన్లను గుర్తించి, స్వాధీనం చేసుకుని, ఈ రోజు సంబంధితులకు తిరిగి అప్పగించినట్లు తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్‌ను సిఈఐఆర్ ద్వారా నేరుగా బ్లాక్ చేయవచ్చని, దీనితో ఫోన్‌ను తిరిగి పొందే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పోర్టల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## యువత అంటే దేశ భవిష్యత్తు



**సిద్ధిపేట రూరల్, నవంబర్ 11, (ప్రజాజ్యోతి) :** డ్రగ్స్ సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేసే ప్రమాదకర మత్తని, విద్యార్థులు ఇటువంటి పదార్థాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ ఎస్.ఎం విజయ్ కుమార్ సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాల భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో , ఆన్లైన్ ద్వారా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర – విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలి అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను కమిషనర్ వ్యక్తిగతంగా అభినందించి, బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన పెంపొందించడం, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడం ప్రతి విద్యార్థి యొక్క బాధ్యతని అన్నారు. పోలీసులు డ్రగ్స్ నిర్మూలనలో అహర్నిశలు సేవ చేస్తున్నారు. ఈ కార్యక్రమాలకు విద్యార్థులు సహకరించాలన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి హెచ్ . కుశాల్కర్, పోలీస్ అధికారులు,పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### క్రీడలతో ఆరోగ్యం..

## టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి





**సంగారెడ్డి , నవంబర్ 11, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** క్రీడలతో ఆరోగ్యం సాధ్యం అన్నారు తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిది గా నిర్మల జగ్గారెడ్డి హాజరైనారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ముందుకు వెళ్ళాలి అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ప్రాధాన్యం ఉంటుంది అన్నారు.విద్యార్థులు ఫోన్ కు దూరంగా ఉండడం వల్ల చదువు పై శ్రద్ధ పెరుగుతుంది అన్నారు. విద్యార్థులు చదువుకు క్రీడాలకు సమానమైన ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు ..ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ అధ్యక్షుడు బంగారు కృష్ణ, తోపాజి అనంత కిషన్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, చింతల సాయి కుమార్, భాను ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం



**నంగునూర్,నవంబర్ 11(ప్రజా జ్యోతి):-** రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని రైతులు కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన ధాన్యానికి రైతుల అకౌంట్లోకి డబ్బులు పడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కు నిదర్శనం అని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య మండిపడ్డారు మంగళవారం నాడు మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు నంగునూరు మండలం వ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించిన ధాన్యానికి రైతులకు డబ్బులు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎరువుల అందించి సమయానికి రైతులకు పెట్టుబడి అందించి ఆదుకున్నారని అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేసేవారని టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల పాలిట శాపంగా మారారని పెట్టుబడి సాయం అందించడంలో ఆలస్యం నకిలీ విత్తనాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి తోడు అకాల వర్షాలతో పంట నష్టపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై పెట్టిన శ్రద్ధ రైతులపై పెట్టడం లేదని మండిపడ్డారు రైతుల కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఓట్లు కావాలి తప్పు రైతులు పడుతున్న కష్టాలను పట్టించుకోవడం లేదన్నారు రైతులు పండించిన ధాన్యం విక్రయించినప్పటికీ రైతులు రైతుల ఖాతాలో డబ్బులు పడక రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోల వీరయ్య గౌడ్ వేణు చక్రవర్తి రంగు రాజు గౌడ్ చలికాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గొడుగుపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మృతి



**దౌల్తాబాద్, నవంబర్ 11: ( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గొడుగుపల్లి శివారు అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పది సంవత్సరాల చిరుత మంగళవారం ఉదయం మృతి చెందింది. అటవీశాఖ రేంజ్ అధికారి సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆ చిరుత కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్య, నిమోనియాతో బాధపడుతోందని, వైద్య పరీక్షల్లో ప్రాథమికంగా నిర్ధారించబడిందని తెలిపారు. వెటర్నరీ నిపుణులను పిలిపించి మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించారు. ప్రాథమికంగా చిరుత ఊపిరితిత్తుల వ్యాధి, నిమోనియాతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది. ఆ చిరుత దాదాపు పది సంవత్సరాల వయస్సు గలదని తెలిపారు.మృతదేహాన్ని అటవీ నియమాల ప్రకారం దహనం చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## ప్రజలకు సేవలు అందించడంలో యూనియన్ బ్యాంకు ముందంజ



**నంగునూరు,నవంబర్ 11 ప్రజా జ్యోతి):-** మండల కేంద్రమైన నంగునూర్ లోని యూనియన్ బ్యాంక్ ప్రజలకు సేవలు అందించడంలో ముందుందని యూనియన్ బ్యాంకు లో రూ.170 కోట్లకు పైగా వ్యాపారం చేస్తోందని బ్యాంక్ మేనేజర్ కటికాల అనిల్ తెలిపారు.46 ఏళ్ల క్రితం ప్రారంభమైన బ్యాంక్ గ్రామీణ ప్రజలకు అనేక రకాల ఆర్థిక సేవలందిస్తోందని అన్నారు. మంగళవారం నాడు యూనియన్ బ్యాంక్ 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్యాంకు లో ఖాతాదారుల మధ్య కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.107 సంవత్సరాల క్రితం ముంబయి నగరంలో,జాతి పిత మహాత్మా గాంధీ చేతుల మీదుగా యూనియన్ బ్యాంక్ ప్రారంభమైందని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా 21లక్షల కోట్ల వ్యాపారం చేస్తూ,వేల సంఖ్యలో బ్రాంచ్ లు, ఏటీఎం లు కలిగి ఉన్నాయని వివరించారు.బ్యాంకు సిబ్బంది,ఖాతాదారుల సహకారంతో యూనియన్ బ్యాంక్ తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ %శ్రీ% లక్వీందర్ సింగ్,బ్యాంక్ ఉద్యోగులు బాల్ రాజు,మాలతి,శ్రీనివాస్ సిబ్బంది బాలా చారి,సంపత్,భూపతి,ఖాతాదారులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా మాతా అభిషేకం







**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 11:** ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము అనంతరం 26 వ మంగళవారం నాడు ఎనగండ్ల గ్రామానికి చెందిన కమ్మరి మహేష్ చారి కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, సంఘమేశ్వర్, ప్రభాకర్,టీ. ఆంజనేయులు, నాగభూషణం,చౌరి గారి చిన్న రాములు, మాజీ ఎంపిటీసీ కృష్ణ గౌడ్,రాజిరెడ్డి భాస్కర్, సంజీవ్ రావు, సాయి కుమార్ సుధాకర్ గౌడ్,పాంద్ర వెంకటేష్, వెంకటరమణ, పాపగౌడ్, నారాయణగౌడ్, రామానుజం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో

**చిన్నకోడూరు, నవంబర్ 11, (ప్రజా జ్యోతి):-** జిల్లా మహిళా శిశు అభివృద్ధి వికలాంగుల మరియు వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీం నగర్ మోడల్ పాఠశాలలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్టు లావణ్య మాట్లాడుతూ బాలికల విద్యా ప్రాముఖ్యత, భద్రత, మరియు సాధికారతపై అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజన్స్ కు ఇచ్చే గౌరవం సమాజంలో వారి ప్రాముఖ్యత తదితర అంశాలపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు మొదటి రెండు మూడవ బహుమతులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం


**చిన్నకోడూరు, నవంబరు11, (ప్రజా జ్యోతి):-** మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన పిడిశెట్టి పర్శరాములు ఇటీవల మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబ ఆర్థిక పరిస్థితులను కార్మిక సంఘం సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలపడంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

## కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**కొండపాక నవంబరు 11(ప్రజా జ్యోతి):** కొండపాక లోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో పనిచేయడం కోసం ఖాళీగా ఉన్న రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని మండల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 12నుండి 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ కుక్ పోస్టుకు అర్హత ఏడో తరగతి పాసై ఉండాలి. అభ్యర్థులు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలి. ఆసక్తి అర్హత గల వారు మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ కు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.దరఖాస్తు చేసుకునే వారు కొండపాక మండలానికి చెందినవారై ఉండాలి. 7 వ తరగతి సర్టిఫికెట్ తో పాటు, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్ జత చేయ గలరు మండల లెవెల్ కమిటీ సమావేశంలో అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు.

### దేశం మొదటి విద్యా శాఖ మంత్రి డాక్టర్

## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి నిర్వహణ




**కల్హే ర్. 11. నవంబర్ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండల కేంద్రాలలోవాడ గ్రామాల్లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాడ గ్రామాల్లో దేశ తొలి విద్యాశాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించడంజరిగింది. ఆనాడు స్వతంత్ర సమర శంఖం ఊదిన మొదటి వ్యక్తి నాటి తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తో కలిసి స్వాతంత్ర ఉద్యమం సమరయుద్ధంలో పాల్గొన్న వ్యక్తి. విదేశాలలో బారిష్టర్గా ఉద్యోగాన్ని వదిలేసి తన స్వంత దేశం కొరకు సేవ చేయాలని ఉద్దేశంతో స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న ఉద్యమకారుడు. విద్య అందరికీ అందే విధంగా విద్యా హక్కును ఒక చట్టంగా రూపొందించిన మహానుభావుడు. ప్రతి ఒక్కరికి సలహాలను సూచనలను మార్గాన్ని చూపే మార్గమే విద్య అని అలాంటి విద్యకు ప్రతి ఒక్కరు హక్కుదారులని. సమాజము దేశము గ్రామం ఇల్లు బాగుపడాలంటే మహిళకు మొదటి మెట్టు విద్యాని ఉదుఘాటించిన వ్యక్తి.కాబట్టి ప్రతి ఒక్కరు విద్యను అభ్యాసించాలని ఆకాంక్షించిన మహానుభావుడు డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ ఆయన జయంతిని నిర్వహించడం వలన నేటి యువతీ యువకులకు ఆయన దేశానికి చేసిన సేవలు గుర్తుంటాయని పలువలు ప్రస్తావించారు

## "విద్యే సమాజ అభివృద్ధికి మూలం": సౌజన్య జడ్జి

**సంగారెడ్డి, నవంబర్ 11 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** మహాత్మా జ్యోతిబా బాలుర పాఠశాల, సంగారెడ్డిలో ఈ రోజు జాతీయ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన శిబిరం ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జి%-%కమ్%-%జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ శ్రీమతి జి. భవాని చంద్ర గారి ఆదేశాల మేరకు నిర్వహించబడింది.కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి%-%సీనియర్ సివిల్




జడ్జి శ్రీమతి బి. సౌజన్య గారు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ, భారత తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి సేవలను స్మరించి, విద్య ప్రతి వ్యక్తికి మౌలిక హక్కు మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి మార్గదర్శక శక్తి అని వివరించారు.ఆమె విద్యార్థులకు న్యాయ అవగాహన, పిల్లల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, మహిళా రక్షణ చట్టాలు మరియు సైబర్ నేరాలపై జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన



కల్పించారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. ధన్‌రాజ్ గారు మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో చైతన్యాన్ని, న్యాయ స్ఫూర్తిని పెంపొందిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంటు తీగలతో వ్యక్తి మృతి

– రైతుపై కేసు నమోదు



మోమిన్‌పేట్ నవంబర్11 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ముట్టి బోయ మునిరంగడు (35) అనే కూలీ షిఖార్(వేట) నిమిత్తం వెళ్లగా పొలంలో రక్షణ కోసం అమర్చిన కరెంటు తీగలకు తగిలి అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మోమిన్‌పేట్ మండలం పరిధిలో జరిగింది. మోమిన్ పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం యూసుఫ్‌కి చెందిన సర్వే నంబర్(68) గల భూమిని ఎన్కతల గ్రామానికి చెందిన గోపాల్ కౌలుకి తీసుకుని పంట సాగు చేస్తున్నాడు. అతడు పంట రక్షణ నిమిత్తం విద్యుత్ తీగలకు కరెంటు ప్రవాహం కల్పించడంతో ప్రమాదం సంభవించింది. మృతుని అన్న ముట్టిబోయ రామకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు గోపాల్‌పై కేసు నమోదు చేశామని సీఐ జి. వెంకట్ తెలిపారు. "పంటల రక్షణ పేరుతో పొలాల్లో కరెంటు షాక్‌లు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధం.

ఇలాంటి చర్యలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అన్నారు. మోమిన్‌పేట్, మర్పల్లి, నవాబుపేట్ మండలాల్లో ఇలాంటి అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చిన వారిపై సుమోటో కేసులు నమోదు చేయనున్నట్టు ఆయన హెచ్చరించారు.

# మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక పోకస్





- షిటీమ్‌ను ఆశ్రయిస్తే మహిళలు సురక్షితం
- డిఎవి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు
- బాల్యవివాహాలు చేస్తే ఎవరిని వదిలిపెట్టం
- తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డి

తాండూరు, నవంబర్ 11 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామ శివారులోని డిఎవి పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ సమక్షంలో షీ టీమ్ ఇన్చార్జి ఏఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు యువతుల పైన ఎలాంటి అఘాయిత్యాలకు తావు లేకుండా ఉండటం కోసం పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని విద్యార్థులకు సూచించారు. పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు కూడ మగవాళ్ళు మాటలు,చేతులు,సైగలు చేయడం, సోషల్ మీడియా ఫోన్ మెసేజ్ లు, వాట్సప్, ఫేస్ బుక్, ఇంస్ట్రా గ్రామ్ గ్రామ్, వంటి ద్వారా ఇబ్బంది కల్గించినట్లయితే ఏమాత్రం వెనకడుగు వెయ్యకుండా షీటీంకు పిర్యాదు చేయాలని సూచించారు. నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లకుండానే టోల్ ఫ్రీ నెంబర్ 181ని సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చు అని చెప్పారు. షీ టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్, రైల్వేస్టేషన్, హాస్పిటల్, చౌరస్తా, దేవాలయాలు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో నిఘా పెడతారని చెప్పారు. ఎవరైనా భద్రతపరంగా ఇబ్బందులకు గురైన షి టీమ్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రకటించకుండానే మీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఫిర్యాదు చేసేందుకు ఏమాత్రం వెనకడుగు వేయకుండా ముందుకు రావాలని సూచించారు. ఫోన్ మెసేజ్ ద్వారా కాని ఇతర సోషల్ మీడియా వినియోగించిన అట్టి వ్యక్తులను పట్టుకోవడం కోసం పోలీసులకు ప్రత్యేక ప్రణాళిక ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ ఎస్సై వినోద్, షీ టీం బృందం, పాఠశాల సిబ్బంది పోలీసులు ఉన్నారు.

# ఢిల్లీ జాతీయ ఫెన్సింగ్ క్రీడలకు పార్థసారథి ఎన్నిక

– రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడలో గోల్డ్ మెడల్ సాధించి,ఢిల్లీలో నవంబర్ 15న జరుగబోయే క్రీడలకు ఎన్నికైనా పార్థసారథి



కులకచర్ల, నవంబర్ 11 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా కులకచర్ల గ్రామ నివాసి సామాన్య కుటుంబం కొడుదుటి పెంటయ్య కుమారుడు పార్థసారథి తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాల అకింపేట్‌లో విద్యనభ్యసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి పెన్సింగ్ క్రీడా పోటీలలో అండర్ 17 ఇయర్స్ ఫెన్సింగ్ బాలుర క్రీడా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు.చదువుతోపాటు క్రీడలలో ఉన్నతమైన ప్రతిభ కనబరచిన మారుమూల ప్రాంతమైన కులకచర్ల గ్రామ నివాసి కొడుదుటి పార్థసారథికి రాష్ట్రస్థాయి పెన్సింగ్ క్రిడలో ఇది 17వ సారి రావడం జరిగింది. నాలుగవ తరగతిలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎన్నిక కావడం జరిగింది.చదువుల్లోనూ,క్రీడల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన పార్థసారథి నవంబర్ 15న జరుగబోయే ఢిల్లీ నేషనల్ పెన్సింగ్ క్రీడలకు ఎంపిక అయ్యారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫెన్సింగ్ క్రీడా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించడం గమనార్హం.ఈ విషయం తెలిసిన కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు పార్థసారథిని అభినందించారు. రాబోయే కాలంలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని,ఉన్న ఊరుకు,కన్న తల్లిదండ్రులకు, గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వివిధ యువజన సంఘాల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఎల్బీనగర్‌లో బీసీ ఉద్యమన్నీ బలోపేతం చేస్తాం

– ఎల్బీనగర్ బీసీ జేఏసీ ఆత్మీయ సభలో ఉద్యమ నేతల ప్రకటన

– అన్ని డివిజన్లో కమిటీలు వేసి బలోపేతం చేస్తాం



ఎల్బీనగర్, నవంబర్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి : ఎల్బీనగర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో బీసీ వాదాన్ని విస్తరించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని పలువురు బీసీ ఉద్యమ నేతలు ప్రకటించారు మంగళవారం నాడు ఆటో నగర్ లోని కర్నాటి గార్డెన్స్ లో ఎల్బీనగర్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనం నకు సభాధ్యక్షత అధ్యక్షత ఎల్బీనగర్ బీసీ జేఏసీ చైర్మన్ దుస్సా యాదగిరి నేత వహించగా కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, బొమ్మ రఘురాం నేత, చామకూర రాజు, కె.వి గౌడ్, కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, గుజ్జు సత్యం, ఎర్రమాద వెంకన్న నేత, టి.ఉపేంద్ర యాదవ్, కొత్తోజు సంతోష్ చారి తదితరులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉధృతం అవుతున్న నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని వారు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని బిసి కులాల సమన్వయం చేసుకుంటూ ఉద్యమాన్ని 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, స్థానిక కమిటీలు వేసి డివిజన్లలో వారీగా ఉద్యమ నిర్మాణం చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లు విషయంలో బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ కపటనాటకాలు ఆడుతున్నాయని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఘోరా శ్యాంసుందర్ గౌడ్, లింగేష్ యాదవ్, వేముల కొండల గౌడ్, పుష్పలీల, రాపోలు జ్ఞానేశ్వర్, తడక యాదగిరి, సల్వా చారి, వెంకటేష్ గౌడ్, రమేష్ యాదవ్, నరసింహ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ అభివృద్ధికై తరలిరండి

## అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం గ్రామాల్లో వాల్ పోస్టర్ విడుదల చేసిన కేడీపీ జేఏసీ





కొడంగల్, నవంబర్ 11 ప్రజాజ్యోతి : కొడంగల్ అభివృద్ధి కై సాగుతున్న కెడిపి జెఏసి పోరుకు తరలి రావాలని కెడిపి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అప్పాయిపల్లి, ఉడిమేశ్వరం గ్రామాల్లో వాల్ పోస్టర్ విడుదల చేసి, గ్రామ ప్రజలతో మాట్లాడుతూ,మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల భవన నిర్మాణాలకోసం శంకుస్థాపన చేసిన చోట పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం, మధ్యలో ఆపేసి హకీంపేట్, పోలేపల్లికి తరలించడం సమంజసం కాదని, నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలకు తలమానికంగా ఉన్న కొడంగల్ పట్టణంలో నిర్మిస్తే కొడంగల్ అభివృద్ధి జరుగుతుందనీ, తద్వారా వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని,అన్ని రకాల రవాణా సదుపాయం కలిగిన కొడంగల్ ప్రాంతాన్ని వదిలిపెట్టి, హకీంపేట్ పోలేపల్లి పై ముఖ్యమంత్రి ఎందుకు శ్రద్ధ చూపెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలంతా ఆలోచించాలని, అభివృద్ధి పనులన్నీ కొడంగల్ నియోజకవర్గ కేంద్రం లోనే నిర్మించాలని కొనసాగుతున్న కెడిపి జేఏసీ పోరులో పౌరులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి అప్పాయిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్ సింగ్ ఠాకూర్, కెడిపి జెఏసి కొకన్వీనర్లు యు.రమేష్ బాబు, రాథోడ్ సూర్యనాయక్, భీమరాజు, మాసాని వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, పకీరప్ప, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేశం బాగుండాలంటే విద్యార్థులు బాగుండాలి

– ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బెంచిలు వితరణ

– పాఠశాల విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

– నంది అవార్డు గ్రహీత హీరో రామ్ కీ







తలకొండపల్లి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : దేశం బాగుండాలంటే విద్యార్థులు బాగుండాలని చిన్ననాటి నుంచే క్రమశిక్షణ పెద్దలపట్ల గౌరవం పెంపొందించుకోవాలని అప్పుడే సమాజ అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధికి పురోగమనం లభిస్తుందని నంది అవార్డు గ్రహీత హీరో రామ్‌కి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని బావోజి తాండ (వెంకటాపూర్ తాండ) గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాల చిన్నారులకు బిజెవైఎమ్ జనరల్ సెక్రటరీ నరేష్ ఛావాన్ కోరిక మేరకు హీరో రామ్‌కి తమ స్వంత వ్యయంతో దాదాపు రూ.45వేలు ఖర్చు చేసి విద్యార్థులకు బెంచిలు వితరణ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం మంగళవారం ముఖ్య సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి నంది అవార్డు గ్రహీత హీరో రామ్‌కీ, ఎంఈఓ చాంప్ల నాయక్, ఎస్ఐ శేఖర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి హీరో రామ్‌కీ మాట్లాడుతూ దేశ అభివృద్ధి విద్యార్థుల చేతుల్లోనే ఉందని చిన్ననాటి నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అ దిశగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యను బోధించే అధ్యాపకులు ఎంతో కష్టపడి గొప్ప ఆలోచనలు పెంపోదించుకుని ప్రభుత్వ ఉద్యోగం పొందతారన్నారు. వారి నుండి నాణ్యమైన విద్యను విద్యార్థులు పొందవచ్చని తెలిపారు.ఫిలిం ఇండస్ట్రీలో మొదటి సినిమాతోనే నంది అవార్డును అందుకున్నానని హీరో రామ్‌కీ తెలిపారు.కష్టపడితే ఎంతటిదైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. యువత మరియు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కొనియాడారు. ఎప్పుడో అవసరం వచ్చిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా ఉంటానని పాఠశాల యాజమాన్యంకు హీరో రామ్‌కీ హామీ ఇచ్చారు. నేను 7వ తరగతి నుండే తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా స్వతంత్రంగా కష్ట పడుతూ ప్రభుత్వ పాఠశాలలలోనే నా విద్యాభ్యాసం కొనసాగించినని ఆయన తెలిపారు.ఎంతోమందిని తమ స్వంత వ్యయంతో చదివిస్తున్నాననీ నేను చదివించిన ఒక యువకుడు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అడ్వైజర్‌గా పనిచేస్తున్నారని నంది అవార్డు గ్రహీత హీరో రామ్‌కీ తెలిపారు.విద్యార్థులు కష్టపడి డాక్టర్లు,లాయర్లు,పోలిస్ లతో పాటు హీరోలు కూడా కావాలని హీరో రామ్‌కీ ఆకాంక్షించారు.

విద్యాశాఖ తరుపున హీరో రామ్‌కీకి అభినందనలు

– ఎంఈఓ చాంప్ల నాయక్

ప్రార్థించే పెదవుల కన్న సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు కొంతమంది సంపాదనలో కొంత భాగం ఇతరేతర సేవ కార్యక్రమాలు చేస్తుంటారనీ అందులో నంది అవార్డు గ్రహీత హీరో రామ్‌కీ కూడా ఒకరు అన్నారు.సేవా భావాన్ని కలిగి ఉండడం మానవ దృక్పథమని ఆయన అన్నారు.మండలంలోని వెంకటాపూర్ తాండలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెంచిలు అందించడం ద్వారా విద్యాశాఖ తరుపున రామ్‌కీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం రెండు జతల దుస్తులు, బుక్స్ అందిస్తుందన్నారు.ప్రతి రోజు ఉదయం విద్యార్థులకు రాగిజావా,సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వారానికి మూడు సార్లు ఉడకబెట్టిన గుడ్డు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువతి, యువకులు చెడు వ్యసనాలకు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు కూడా కొంత పర్యవేక్షణలో ఉండాలని తెలిపారు. చిన్నతనం నుండే విద్యార్థులు లక్ష్యాలను ఏర్పరుచుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రోత్సాహం అందించి విద్యార్థులకు బెంచిలు వితరణ చేసిన హీరో రామ్‌కీకి ఎంఈఓ చాంప్ల నాయక్ అభినందనలు తెలిపారు. విద్యార్థులు విద్యా, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆయన కొనియాడారు. అనంతరం పాఠశాల యాజమాన్యం హీరో రామ్‌కీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రామ్‌కీ సంస్థ వారు సమావేశానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాతో సన్మానం చేశారు. అనంతరం చిన్నారులకు హీరో రామ్‌కీ స్వీట్లు పంచి వారితో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిందు,కాంప్లెక్స్ హెచ్ఎం రాందాస్, తలకొండపల్లి ఎస్ఐ శేఖర్ గ్రామ యువకులు నరేష్ ఛావాన్, కేతావత్ శంకర్, గ్రామ యువకులు సభావట్ రాజేందర్, సురేష్, ముదవత్ చందు, శ్రీను, శ్రీధర్, వినోద్, తరుణ్, అనిల్, సిద్దు తదితరులు ఉన్నారు.

# హృదయం నుండి ఇచ్చిన విద్య సమాజంలో విప్లవం తీసుకురాగలదు

– రాజేంద్రనగర్ ఎఈఓ శంకర్ రాథోడ్

– శ్రీరాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

– పాల్గొన్న రాజేంద్రనగర్ ఎంఈఓ శంకర్ రాథోడ్





రాజేంద్రనగర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : హృదయం నుండి ఇచ్చిన విద్య సమాజంలో విప్లవం తీసుకురాగలదని రాజేంద్రనగర్ ఎఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని శ్రీంరాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సాంస్కృతిక కమిటీ చైర్మెన్ ఎస్కే అల్లావలి ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్య అందాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ కల: అది నిజం కావాలని సూచించారు.

సమ్మేటివ్ –%1% పరీక్షలో ప్రతిభ కనబర్చిన వారికి ఎంఈఓ చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. అనంతరం మధ్యాహ్నభోజనం పరిశీలించి సంతృప్తిని వ్యక్త పరచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్చ్ఎం శంకర్. ఉపాధ్యాయులు లత, ఆశాజ్యోతి, ముస్తాఫా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13వ తేదీన పిజెటిఎయు రిజిస్ట్రార్

– విసియు డ్యూయల్ డిగ్రీ కోర్సులకి మరియు ఎన్ఆర్ఐ/ ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులకి వాక్ – ఇన్ – కౌన్సిలింగ్



రాజేంద్రనగర్, నవంబర్ 11 (ప్రజాజ్యోతి) : ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్-ఇన్-కౌన్సిలింగ్ ను నిర్వహిస్తున్నట్లు పిజెటిఎయు రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. అదేరోజు అనగా నవంబర్ 13వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ), బి.టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్),బీఎస్సీ (ఆనర్స్), కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్-ఇన్-కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్సెస్ అండ్ ఎన్విరాన్ మెంట్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్‌లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ www.pjtau.edu.in లో చూడవచ్చని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

# జాతీయ విద్యా దినోత్సవము ఘనంగా నిర్వహించిన తాడిపోయిన రామస్వామి





శేరిలింగంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి): జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోగల గచ్చిబౌలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యాశాఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి రిహానా బేగం అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య తాళ్ళ సుమాలినిగారు విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ...దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు.ఆజాద్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు.స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు అని అన్నారు.ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది. విద్య వలన జ్ఞానము, ధైర్యము, సంస్కారముల వంటి సుగుణములు అలవడటంతో పాటు ఆరోగ్యం, జీవనోపాధి, సామాజిక స్థిరత్వం పెరగడం, దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి కలగటం, పేదరికం నుండి బయటపడటం, సమాజ శ్రేయస్సు, దేశాభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడం, మంచి ఆలోచనా విధానాన్ని పెంపొందించుకునేందుకు, మెరుగైన నిర్ణయాలను తీసుకోవడం వంటి అనేక ప్రయోజనాలు విద్య వలన కలుగుతాయి అని అన్నారు.నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి.నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి. నిత్యము పుస్తక పఠనం చేయాలి. చక్కని చేతి వ్రాత కలిగి ఉండాలి.అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి రిటైర్డ్ ఐ ఆర్ఎస్ ఆఫీసరు, అధ్యాపకులు జి రాములు, జి హన్మంతు, కె మోహన్, మహేష్ గౌడ్, జగదీష్, విద్యార్థినీ, విద్యార్థులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వండి

- యంపి ధర్మపురి అరవింద్ కు పిఆర్టియు టిఎస్ వినతి పత్రం

జగిత్యాల టౌన్,నవంబర్11, ప్రజాజ్యోతి
2010కి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేనందున గత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపుస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించవలసిందిగా పిఆర్టియు టిఎస్ జగిత్యాల



జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సెప్టెంబర్ 1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు,ఐదు సంవత్సరాల లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారు.విద్యా హక్కు చట్టం 2009 తేదీ 2010 ఆగస్ట్ 23 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది.విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారు.2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు,దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

-మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి.

జగిత్యాల టౌన్, నవంబర్11,ప్రజాజ్యోతి
భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివని మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజహిద్ ఆదిల్ అన్నారు.పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మౌలానా అబుల్ కలాం




ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని, దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా విశేష సేవలందించి, దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు చేపట్టారన్నారు. దేశ మహనీయుల జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలు నిర్వహించకపోవడం సరికాదని, రానున్న భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని, జగిత్యాల పట్టణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజోద్దీన్ మన్సూర్, మీర్ ఖాజీం అలీ, జుబేర్ మాలిక్, రియాజ్, సోహైల్, ఖైసార్, నాజీమ్, నేహాల్, సలావొద్దీన్ మున్నా,అఫ్రోజ్, నహిద్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలి

-ఎంపీ ధర్మపురి అరవింద్ ను కోరిన జగిత్యాల టీయూడబ్ల్యూజే నాయకులు.

జగిత్యాల టౌన్, నవంబర్ 11,ప్రజాజ్యోతి
జర్నలిస్టుల రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరుతూ టియుడబ్ల్యూజే (ఐజేయు) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంపీ ధర్మపురి అరవింద్ కు వినతి పత్రం అందచేశారు. 2025 నవంబర్ 11 మంగళవారం రోజున జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన దిశ సమావేశం లో పాల్గొనేందుకు వచ్చిన నిజామాబాద్ ఎంపీ అరవింద్ ని కలిసిన



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి లు ఈ మేరకు ఎంపి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని సౌకర్యాలు కల్పించాయన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో రాయితీతో కూడిన ప్రయాణానికి జర్నలిస్టులకు బస్సు పాసులు అందజేస్తుందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు రాయితీతో కూడిన రైల్వే పాసులను అందజేసేదని వాటిని గత 3 సంవత్సరాల క్రితం రద్దు చేశారన్నారు. వివిధ కారణాలతో రద్దుచేసిన జర్నలిస్టు రైల్వే పాసులను పునరుద్ధరించేందుకు కృషి చేయాలని ఎంపీ ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ అరవింద్ రైల్వే పాసుల పునరుద్ధరణ విషయం రైల్వే మంత్రి, రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ ని కలిసిన వారిలో జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్టులు ఏల్లాలా రాజేందర్ రెడ్డి, ఆనంద్, వంశీకృష్ణ, చింత లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల జిల్లా లో ఘనంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం

జగిత్యాల టౌన్, నవంబర్ 11, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా 2025 నవంబర్ 11 మంగళవారం రోజున జగిత్యాల పట్టణంలో గొల్లపల్లి రోడ్డు లో గల తెలంగాణ మైనార్టీ






వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ పాఠశాల జగిత్యాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 జయంతినీ పురస్కరించుకుని మైనార్టీ వెల్ఫేర్ డే,నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలలో పాల్గొనీ,వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెమెంటో అందజేసి,ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,ముందుగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ నవంబర్ 11న మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఈ రోజే భారతదేశపు తొలి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం కూడా అని పేర్కొన్నారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు అబుల్ కలాం గులాం ముహియుద్దీన్. ఆయన "మౌలానా ఆజాద్" గా ప్రసిద్ధి చెందారు. భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒకరైన ఆయన గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చి 1920లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి, 1940లో రామ్‌ఘర్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. 1946 వరకు ఆ పదవిలో కొనసాగారు.స్వాతంత్ర్యం అనంతరం 1947 నుండి 1958 వరకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యా మంత్రిగా పనిచేసి, భారతదేశ ఆధునిక విద్యా వ్యవస్థకు పునాది వేశారు. ఆయన ఆధ్వర్యంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూ జి సి), ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టి ఎస్ ) వంటి ప్రధాన విద్యా, శాస్త్రీయ సంస్థలు ఏర్పాటయ్యాయి.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1992లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించబడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుచిత్ర, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ ఖాన్ జియా,ఖాజిం అలీ,షోయబ్ ఉల్ హాక్,స్వామి రెడ్డి,ప్రభాత్ సింగ్ ఠాగూర్ యం ఏ ఆరిఫ్ ఫిరోజ్, జమీల్,సయ్యద్ గౌస్ ఫహీం ఫుర్కాన్,అధ్యాపకులు,విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మార్పు సాధ్యం

ప్రణాళిక ప్రకారం చదివి,ఉన్నత స్థానాలకు ఎదగాలి

ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

తంగళ్లపల్లి, నవంబర్11:(ప్రజా జ్యోతి)
విద్యార్థినులు ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను నిర్వాహకులు సన్మానించారు.
అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థిని నిత్యం తమ విద్యాలయంలోని లైబ్రరీలో బుక్స్, దిన పత్రికలు ఫైనల్ పరీక్ష వరకు సాధన చేయించాలని ఆదేశించారు. ఈ విద్యాలయం నుంచి విద్యార్థులు వచ్చే ఏడాది పలు జాతీయ విద్య సంస్థల్లో సీటు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని మంచిగా విద్యను అభ్యసించి







తంగళ్లపల్లి టీఎంఆర్ఈఐఎస్ విద్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, బాలకార్మిక నిర్మూలన అంశాలపై ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఇంటర్ విద్యార్థులు ఏమి చదువుతున్నారు? తర్వాత ఏమి చదువుతారు? వారు ఆసక్తి ఏంటి? అని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు టీచర్లకు ప్రశంసా పత్రాలు పంపిణీ చదవాలని సూచించారు. సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, పుస్తకాలకు దగ్గరగా ఉండాలని పిలుపు ఇచ్చారు. విద్యార్థిని కుటుంబ నేపథ్యం ఎలా ఉన్నా సరే అత్యున్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యతోనే వ్యక్తిగత, సామాజిక మార్పు సాధ్యమని పేర్కొన్నారు. పలు ఉదాహరణలు వివరించారు. మంచిగా చదివే వారికే ఉన్నత అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అన్ని తరగతుల సిలబస్ ఫిబ్రవరిలోగా పూర్తి చేయాలని, గత పది సంవత్సరాల బోర్డ్ పరీక్ష పేపర్స్ తీసుకొని, టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్ తదితర వృత్తులు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని సూచించారు. ఇష్టపడి చదివి.. ప్రతి సబ్జెక్టులో రాణించాలని, పోషకాహారం నిత్యం తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్, ప్రిన్సిపాల్ ఉర్సా ఫాతిమా. మైనార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏటీసీతో ఉపాధి అవకాశాలు మెరుగు

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి, నవంబర్11:(ప్రజా జ్యోతి)
అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ)తో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు.
ఏటీసీలోని సీ ఎన్ సీ మ్యాచింగ్ టెక్నీషియన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలెక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్ అండ్ డిజైనర్ ఎఫ్ఈఎం కోర్సుల్లో బాగంగా వివిధ యంత్రాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, విద్య బోధన, ప్రాక్టికల్ అంశాలపై పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మొత్తం ఎంత విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ ను అడగగా, 172 మంది విద్యార్థులకు గాను 166 మంది చదువుతున్నారని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ తీసుకెళ్లారు. వివిధ కోర్సుల ల్యాబ్ లను పరిశీలించారు.
ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ



అగ్రవాల్ మాట్లాడారు. యువత ఏటీసీ సెంటర్లు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తరగతులకు వచ్చే విద్యార్థులు ప్రతి అంశాన్ని లోతుగా తెలుసుకోవాలని, ప్రాక్టికల్ ను కూడా నిత్యం సాధన చేయాలని సూచించారు. ఈ దశలో నేర్చుకున్న అంశాలు ఉద్యోగానికి, వృత్తి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి నిముషం విలువైనదని, తరగతులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కవిత, తహసీల్దార్ జయంత్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దినేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ -11 (ప్రజాజ్యోతి)
స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం





ఘనంగా నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి ఇంచార్జి కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు.ఇక్కడ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలు

బీర్ పూర్, నవంబర్11, (ప్రజాజ్యోతి)
బీర్ పూర్ మండలంలో సాగు చేసిన పంట ఉత్పత్తుల దిగుబడి అంచనాలు రూపొందించేందుకు అధికారులు గ్రామాల్లో పంటకోత ప్రయోగాలు చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ .



తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం కండ్లపల్లి గ్రామంలో పత్తి, వరి పంటకోత ప్రయోగాలు చేశారు. ఇందులో భాగంగా కొంత విస్తీర్ణం పొలాన్ని కోసి నూర్పిడి చేశారు. వచ్చిన ధాన్యాన్ని తూకం వేశారు. ఈ ప్రయోగం ద్వారా ఈ ప్రాంతంలో సాగు చేసిన పొలాల్లో వచ్చే సరాసరి దిగుబడిని లెక్కకడతామని ఏఓ తెలిపారు. ఏఈఓ అయ్యోరి వినోద్, రైతులు బోరే మమత, వినోద్ లు ఉన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

కథలాపూర్, నవంబర్ 11(ప్రజాజ్యోతి):
మండలంలోని పోసానిపేట గ్రామ శివారు మూలములుపు వద్ద మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం పోసానిపేటకు చెందిన జాబిడి రఘుపతి రెడ్డి(35)



తాండ్రియాల వైపు నుండి పోసానిపేటకు ద్విచక్రవాహనంపై వెళుతున్నాడు. పోసానిపేట శివారు ఎల్లమ్మ మూల మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ అతివేగంతో ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో రఘుపతిరెడ్డికి తలకు తీవ్ర గాయాలవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలానికి సీఐ సురేష్ బాబు, ఎస్ఐ నవీన్ కుమార్ చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు. ప్రమాదంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

## కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థికి సత్కారం

వేములవాడ, నవంబర్ 11, (ప్రజాజ్యోతి):
కరీంనగర్ లో జాతీయ స్థాయి ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్
రెండు గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్స్ కైవసం చేసుకున్నాడు. ఈ




సందర్భంగా మంగళవారం మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ఉప్పుల పవన్ రాజ్ ను అభినందిస్తూ, శాలువాతో ఘనంగా సన్మానించారు. కరాటేలో
జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు, వరి లక్ష్మి నారాయణ, నామాల శేఖర్, కోశాధికారి రామతీర్థం వేంకటేశ్వర్లు, చేకుర్తి నవీన్, చిలుక రమేశ్, ఉప్పుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్య నేరం

మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ,

ధర్మారం,నవంబర్11(ప్రజా జ్యోతి న్యూస్):
బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ,జెండర్ స్పెషలిస్ట్ జె.సుచరిత అన్నారు. మంగళవారం రోజున మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ధర్మారం మండలంలోని లంబాడి




తండా (బి),లంబాడి తండా(కె) గ్రామాలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బాల్య వివాహాలు చేయడం,ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని,బాల్య వివాహాల నిర్మూలనకు మహిళలు,పురుషులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక,అనర్థాలు గురించి వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం,ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బ్లాండిన,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సునీత,శ్రీనివాస్, శ్రీనివాస్, అంగన్వాడి టీచర్స్ స్వాతి,లలిత, ఆశ కార్యకర్తలు సరస్వతి,శోభ,తిరుమల,గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, సత్యనారాయణ,ఏఎన్ఎం కరుణ,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తెలుగుదేశంపార్టీ పూర్వ వైభవానికి వనమా వాసు కృషీ

- పార్టీని ముందుకు నడిపించే దిశగా విరాళం అందించిన ఖమ్మం జిల్లా టీడీపీ నేత
- రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి చెందాలని తెలుగు తమ్ముళ్ళ ఎదురు చూపులు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా టీడీపీ సీనియర్ నాయకుడు వనమా వాసు సోమవారం హైదరాబాద్ లో తెలుగుదేశంపార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పొలిట్ బ్యూరో సభ్యులు, బక్కని నరసింహులు ని మర్యాద పూర్వకంగా కలిసి,రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశంపార్టీని అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని, పార్టీ ఆర్థిక అవసరాల కోసం తన వంతు సాయంగా పార్టీ ఫండ్ గా లక్ష రూపాయలు,స్వయంగా అందజేశారు, పార్టీ అభివృద్ధి తోడ్పాటు కి తెలంగాణ రాష్ట్ర టిడిపి క్యాడర్ నడుం బిగించాలని హితవు పలికారు.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ ఆవరణ లోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం



గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు.అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

## మత్స్య సొసైటీ నూతన కార్డుల పంపిణీ.

కారేపల్లి, నవంబర్ 11, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి పెద్ద చెరువు చేపల సొసైటీ నూతన సభ్యుల గుర్తింపు కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పెద్ద చెరువు గిరిజన మత్స్యశాఖ సొసైటీ నూతన



సభ్యులుగా 21 మంది అర్హత పొందినారు. వారికి గేటు కారేపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో సభ్యత్వ కార్డులను గ్రామపంచాయతీ సెక్రటరీ కె. అనూష కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, గ్రామ పెద్దల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతయ్య, చెరుకూరు వెంకటేశ్వర్లు జక్కుల కుమార్, భానోత్ నాగార్జున్, సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల పరామర్శ.

మండేపూడి శ్రీనివాసరావు.

కారేపల్లి,నవంబర్ 11, ప్రజాజ్యోతి:
సింగరేణి మండల పరిధిలో మరణించిన పలు కుటుంబాలను తెలుగుదేశం జిల్లా నాయకులు మండే పూడి శ్రీనివాసరావు, పార్లమెంటు అడహాక్ కమిటీ సభ్యులు కేతినేని హరిచంద్ర మంగళవారం పరామర్శించి సానుభూతి తెలిపారు. ముందుగా మండల పరిధిలోని మాదారం గ్రామ నివాసి



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగడ్ల రామారావు సతీమణి సైదమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించారు. ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సింగరేణి మండల కేంద్రానికి చెందిన సింగరేణి మాజీ సర్పంచ్ బొడమోహన్ కృష్ణ, హమాలీ వర్కర్ జంగాని రాజు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను కూడా పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు . ఈ కార్యక్రమంలో డి. కొండలరావు, శేషయ్య, నాగండ్ల నాగేశ్వరరావు, పాపిన్ని వెంకటేశ్వర్లు, కిలారి వెంకటేశ్వర్లు,చింత నిప్పు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక విద్య ద్వారానే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు.హిందీ, అరబిక్, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు.మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులా






స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు.
మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కలెక్టర్ అన్నారు.
పేదరికం విద్యతో మాత్రమే దూరమవుతుందని భావించి ప్రతి పేదవాడికి విద్య అందే దిశగా చర్యలు తీసుకున్నారని అన్నారు.వ్యక్తిగతంగా లను ఏర్పాటు చేసిందని,ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా మైనార్టీ శాఖ అధికారి ముజాహిద్, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయిస్తుంది

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు
తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,
నిబంధనలు సడలించి పత్తి, ధాన్యం కొనుగోలు చేయాలి
జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక కేంద్ర ప్రభుత్వం రైతులను ప్రణాళిక ప్రకారం దివాలా తీయి స్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు



రాంబాబు అన్నారు, మంగళవారం ఖమ్మం రామకృష్ణ భవన్ లో చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం డివిజన్ మహాసభ లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం లో ఆత్మ నిర్భర్ భారత్,వికసిత్ భారత్ నిర్మాణం పేరుతో అనేక సంస్కరణలు తీసుకు వస్తుంది అని , ఈ సంస్కరణలు కార్పొరేట్ సంస్థల లాభాల ,ప్రయోజనాలు కోసం తప్ప రైతుల నష్టాలు, కష్టాలు పరిష్కారం కోసం కాదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 9 న రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉచిత విద్యుత్ కు మంగళం పాడే విధంగా ఉందని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు జిల్లా, డివిజన్ కేంద్రాల్లో రైతు ప్రదర్శనలు జయప్రదం



చేయాలని కోరారు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ పత్తి, ధాన్యం కొనుగోల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి దృష్టి సారించాలి అని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో రబీ సీజన్ సన్న ధాన్యం బోనస్ 63 కోట్ల రూపాయలు విడుదల చేయాలి అని, రుణమాఫీ సక్రమంగా చేయకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు అని సంపూర్ణ రుణమాఫీ చేయాలని కోరారు,మహాసభ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జెండా సీనియర్ నాయకులు ధానియకుల నాగేశ్వర రావు ఎగురవేశారు.మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు,కుసుపూడి మధు ,ప్రతాపనేని వెంకటేశ్వరరావు, నాగళ్ళ శ్రీధర్, బోడేపూడి వీరభద్రం,వంకాయలపాటి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.నూతన డివిజన్ అధ్యక్షకార్యదలు గా
చిలకల వెంకటేశ్వర్లు, ఎస్ కె మీరా సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11, ప్రజా జ్యోతి
భారత రత్న, భారతదేశ తొలి కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.
మంగళవారం స్థానిక ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి, మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి హాజరైమౌలానా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ సేవలు మరువరానివన్నారు, ఆయన భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా విధానానికి పునాది వేయడంతో పాటు పేద, వెనుకబడిన వర్గాల పిల్లల విద్యకు మార్గం చూపారని వివరించారు. మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర్య సమరయోధుడు, కవి, రచయిత, విద్యావేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఆయన చూపిన



మార్గం నేటికీ విద్యావేత్తలకు, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు,
దేశం , రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, అర్హులందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాన్ని అభివృద్ధి దిశగా నడిపించుకోవాలని సూచించారు.
ప్రస్తుతం భారతీయులు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తున్నారంటే, దానికి పునాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చూపిన విద్యా దార్శనికతేనని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.
మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, బీసీ వెల్ఫేర్ అధికారిని విజయలక్ష్మి , ఐడిఓసి అధికారులు, సిబ్బంది , అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## సమావేశంలో మాట్లాడుతున్న ఎండి యాకూబ్ పాషా

విద్యతోనే మైనారిటీల అభివృద్ధి సాధ్యం
మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకుబ్ పాషా

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11, ప్రజా జ్యోతి
మైనార్టీల అభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా అన్నారు.
భారతదేశపు మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాల లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మైనార్టీలను విద్యాపరంగా ముందుకు తీసుకెళ్లాల నే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకుల పాఠశాలు, కళాశాలు 204 పైగా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షల్లో సుమారు 40 మంది విద్యార్థులు మెడిసిన్ లో కన్వీనర్ కోటాలో సీట్లు సాధించారని,
అదేవిధంగా అనేక మంది విద్యార్థులు ఇంజనీరింగ్ సీట్లు సైతం సాధించారన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు 10 మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఈ యేడాది 15 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కళాశాలలు మంజూరు చేయగా అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బాలుర, ఖమ్మం జిల్లాకు బాలికలకు సిఓఈ కళాశాలలు మంజూరు కావడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభం కానున్నాయని, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మైనార్టీ గురుకులాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం చే బోధన తరగతులు నిర్వహించడం




జరుగుతుందని కావున మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జీవన్ మైనారిటీ నాయకులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ధరావత్ రామోజీ పార్థివ దేహానికి నివాళులర్పించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

పాలేరు ఆర్.సి నవంబర్ 11 ప్రజా జ్యోతి
కూసుమంచి మండలంలోని మంగళ్ తండా మాజీ ఎంపీటీసీ సభ్యులు భానోత్ మంగ్య నాయక్, ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామోజీ నాయక్ అనారోగ్యాలతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర



రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మృతుల కుటుంబాలకు సంతాప సానుభూతిని తెలియజేశారు. కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రామోజీ నాయక్, మంగ నాయక్ పార్థివ దేహానికి పూలమాలేసి నివాళులర్పించారు.
అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ , నాయకులు చాట్ల పరుశురాం బాలావత్ రవి నాయక్, రాజు, కుమార్, సురభి స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించేలా కృషి జరగాలి

-కిన్నెరసాని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 11, ప్రజా జ్యోతి
గిరిజనుల సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, తర తరాలకు సంక్రమింపజేయాలనే ఉద్దేశంతో పాల్వంచ మండల పరిధిలోని



కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం బంజారా తెగకు అత్యంత ప్రాధాన్యత కలిగిన “సీత్లాపండుగ” ను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బంజారా సమాజానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంప్రదాయాలు, పండుగ యొక్క మహత్తు , సామాజిక ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయుల నేతృత్వంలో విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ అవగాహన కల్పించారు, పండుగ సందర్భంగా సంప్రదాయ నృత్యాలు, గుర్తింపు చిహ్నాల ప్రదర్శనలు వంటి ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి మహత్తు అమూల్యమని, దానిని గౌరవంగా అర్థం చేసుకొని సంరక్షించడం మనందరి బాధ్యత” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి.తిరుపతి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడిగా జబ్బార్

-ప్రకటించిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు

ఇల్లందు, నవంబర్ 11, ప్రజాజ్యోతి:
భారత రాష్ట్ర సమితి ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మహమ్మద్ జబ్బార్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ అధ్యక్ష పదవికై పలువురు పేర్లు పరిశీలించిన అనంతరం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి



పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ జబ్బర్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో చుంచుపల్లి 1, 2, జూలూరుపాడు, సుజాతనగర్ లతో పాటు ఇల్లందు పట్టణ అధ్యక్షులను నియమించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలు, ప్రజా సమస్యలపై కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ ప్రజల పక్షాన పోరాడేందుకు, పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. ఇల్లందు పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి జబ్బార్ ను పార్టీ వ్యవస్థాపక నాయకుడు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ గ్రంథాలయ జిల్లా చైర్మన్ దిండిగాల రాజేందర్, నాయకులు ఎస్ రంగనాథ్, అబ్దుల్ నభి, కడకంచి వీరస్వామి, రామ్ లాల్, ఉపేందర్, లలిత్ కుమార్ పాసి, ఇమ్రాన్, రవి గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందలు తెలిపారు. అదేవిదంగా తనను ఇల్లందు పట్టణ అధ్యక్షునిగా నియమించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాంబు దాడి నిందితులను వదలబోం

మొదటిపేజీ తరువాయి..

త్వరలో వెల్లడించనున్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో




నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసిందన్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## ఢిల్లీ పేలుడు ఘటనలో 12కు చేరిన మృతుల సంఖ్య

మొదటిపేజీ తరువాయి..

సమీపంలో కారులో సంభవించిన భారీ పేలుడుతో దేశ రాజధాని నగరం దిల్లీ ఉలిక్కిపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఇక నిందితుడికి సంబంధించిన వీడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారుకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ కారు నడుపుతోన్న వ్యక్తి డాక్టర్ ఉమర్ మహ్మద్ అని పోలీసులు అనుమానిస్తున్నారు. గత రెండు రోజులుగా దేశవ్యాప్తంగా ఛేదిస్తోన్న ఉగ్ర కుట్రల్లో భాగంగా అరెస్టయిన వారిలోను వైద్యులు ఉండటం కలకలం సృష్టిస్తోంది. ఇప్పటివరకు మంత్రులు, అధికారులు దీనిని ఉగ్ర ఘటనగా పేర్కొన్నప్పటికీ.. చట్టవిరుద్ధ కార్యకలాపాల కింద దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెల్లడించారు. అయితే భయంతో ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడా..? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. నిషేధిత జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ ఉగ్ర సంస్థలతో సంబంధం ఉన్న 8 మందిని అరెస్టు చేసినట్లు సోమవారం జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. వీరిలో ముగ్గురు వైద్యులు అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ ఉన్నారు. వారిలోని మహిళా డాక్టర్ షాహిన్ సోమవారం లఖ్‌నవూలో అరెస్టు కాగా ఆమె కారు నుంచి ఏకే-47 రైఫిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు జమ్మూకశ్మీర్ పోలీసులు తెలిపారు. మరోపక్క గుజరాత్‌లో భారీ ఉగ్ర కుట్రకు ప్రయత్నించిన సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరు ఐసిస్ సానుభూతిపరులను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ కూడా ఒక డాక్టర్ కావడం గమనార్హం. ఈ పరిణామాల వేళ ఉమర్ ఆత్మాహుతి దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. తన సహచరుల అరెస్ట్, బాంబు తయారీలో వాడే పేలుడు పదార్థాల స్వాధీనంతో నిరాశ చెందిన అతడు ఈ పేలుడు పాల్పడి ఉండొచ్చన్న కోణాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది. పేలుడుకు పాల్పడినట్టు అనుమానిస్తున్న డాక్టర్ ఉమర్ మహమ్మద్ కుటుంబ సభ్యులు సహా ఆరుగురిని జమ్మూ కాశ్మీర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఉమర్ తల్లి షమీనా భానో, సోదరులు ఆషిక్ అహ్మద్, జాహ్ అహ్మద్, అలాగే ప్లంబర్ అమిర్ రషీద్, ప్రభుత్వ ఉద్యోగి అమీర్ రషీద్ మిర్, బ్యాంకు సెక్యూరిటీ గార్డ్ తారీఖ్ మాలిక్ ఉన్నారు. పోలీసుల సమాచారం ప్రకారం ఫరీదాబాద్ ఆయుధాల కేసులో పరారీలో ఉన్న ఉమర్ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీల ద్వారా కారు కదలికలను పోలీసులు గుర్తించారు. ఘటనపై అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఫరీదాబాద్ ఉగ్ర కుట్రతో సంబంధాలు ఉన్న డా.ఉమర్ మహ్మద్ ఈ పేలుడులో కీలక వ్యక్తి అని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. పుల్వామాకు చెందిన ఉమర్ 1989 ఫిబ్రవరిలో జన్మించాడు. అతడి తండ్రి జీహెచ్ నబీ భట్, తల్లి షమీమా బానో. ఉమర్ తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి.. దాదాపు 10 ఏళ్ల క్రితం ఉద్యోగం నుంచి వైదొలిగారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

### మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భారత స్వాతంత్ర సమరయోధుడు,



బహుభాషా కోవిదుడు, దేశ విద్యారంగ పురోభివృద్ధికి కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి





పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియా, బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. అందరితో సౌమ్యంగా మాట్లాడుతూ మృదుస్వభావిగా పేరుపొందారని, మైనార్టీల సంక్షేమానికి ఎంతో కృషి చేశారని చెప్పారు. వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఇంచార్జ్ డి ఆర్ ఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, డి ఈ ఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతీలాల్, మైనారిటీ పెద్దలు డాక్టర్ ఎం ఏ ఖాన్, సయ్యద్ హసన్, ఎం డి సలీం, ఎం ఏ రఫీ, ఉమర్ షరీఫ్, సయ్యద్ జాఫర్, బాబాజియఉద్దీన్, మసిఉద్దీన్, అహ్మద్ ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. నేషనల్ పార్క్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నట్లు సమాచారం



అందుకున్న బీజాపూర్, దంతెవాడ, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్త బృందం ఈ ఆపరేషన్ చేపట్టింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఆటోమేటిక్ ఆయుధాలు ఇన్సాస్, స్టెన్‌గన్‌లు, 303 రైఫిళ్లు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టు కదలికలు ఉన్నట్లు తెలిసిందని, అదనపు బలగాలను అక్కడికి పంపుతున్నట్లు బస్తర్‌రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు గరియాబంద్ జిల్లాలో నాలుగు గంటలపాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ కాల్పుల నుంచి మావోయిస్టులు తప్పించుకోగా.. పెద్ద ఎత్తున ఆయుధ సామగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్

మొదటిపేజీ తరువాయి..

విజయ్ దేవరకొండను గంటకుపైగా సిట్ అధికారులు ప్రశ్నించారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమిషన్లపై ఆరా తీసినట్టు సమాచారం. విచారణ అనంతరం సీఐడీ కార్యాలయం వెనుకగేటు నుంచి విజయ్ దేవరకొండ వెళ్లిపోయారు. విచారణకు హాజరు కావాలని విజయ్ దేవరకొండతో పాటు నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా సీఐడీ సిట్ అధికారులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. గతంలో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి.

## బీహార్‌లో ఎన్‌డిఏకే పట్టం

మొదటిపేజీ తరువాయి..

తీవ్ర పోటీ నెలకొంది. మరోవైపు బీహార్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. అలాగే లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం ఆ రాష్ట్రంలో ఇటీవల యాత్ర చేపట్టారు. బిహార్‌లో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరు ముగియడతో ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు విపక్షాలకు 70-90 స్థానాలు ఇతరులకు 2-8 స్థానాలు వస్తాయని మ్యాట్రిజ్ అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ కూడా ఎన్డీయేకు 133-148, విపక్షాలకు 87-102 సీట్లు, ఇతరులకు 3-6 వస్తాయని పేర్కొంది. జన్‌సురాజ్ పార్టీకి మాత్రం 0-2 స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉందని తెలిపాయి. మొత్తంగా బీజేపీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రధాన ఎగ్జిట్ పోల్ సర్వేలు



స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఆయా సర్వేలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి. వీటిలో ఎక్కువగా అధికార 'ఎన్డీయే'కు బిహారీలు మరోసారి పట్టం కట్టనున్నట్లు పేర్కొన్నాయి. అధికార పక్షానికి మెజార్టీ మార్కు 122 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనాకు వచ్చాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అంతగా ప్రభావం చూపలేదని తెలిపాయి. బిహార్‌లో అధికార ఎన్డీయే 133-159 స్థానాల్లో విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహాగఠ్‌బంధన్‌కు 75-101 సీట్లు వచ్చే అవకాశం ఉ ందని తెలిపింది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీకి 0-5 స్థానాలు, ఇతరులు 2-8 స్థానాల్లో విజయం సాధించవచ్చని అంచనా వేసింది. దైనిక్ భాస్కర్ ఎన్డీయేకు 145-160 సీట్లు, మహాగఠ్‌బంధన్‌కు 73-91 సీట్లు రావచ్చని అంచనా వేసింది. ఎన్డీయేకు 147-167, పట్టం కట్టాయి. ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి. మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఈ నాలుగు సర్వేల్లోనూ ఎన్డీయే దూసుకుపోయింది. జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా ప్రకారం ఎన్డీయే 135 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. ఇండియా కూటమికి 83 నుంచి 103 సీట్లు వస్తాయి. డీవీసీ రీసెర్చ్ (ఆ÷ఎఅ స।బ।సజీఇ౯ర) పోల్స్ సర్వే ప్రకారం ఎన్డీయే 137 నుంచి 152 సీట్లు గెలుచుకుంటుంది. మహాగఠ్‌బంధన్ 83 నుంచి 98 సీట్లు, జన్‌సురాజ్ 2 నుంచి 4, ఇతరులు 4 నుంచి 8 సీట్లు గెలుచుకుంటారని తెలిపింది. చాణక్య సర్వే ప్రకారం ఎన్డీయే 130 నుంచి 138 సీట్లు గెలుచు కుంటుంది. ఎంజీబీ 100 నుంచి 108, ఇతరులకు 3 నుంచి 5 సీట్లు వస్తాయి. టైమ్స్ నౌ సర్వే ప్రకారం ఎన్డీయే 129 సీట్లు గెలుచుకుంటుంది. ఎంజీబీ 86 సీట్లు, జేఎస్‌పీ 2 సీట్లు, ఇతరులు 3 సీట్లు దక్కించుకుంటారు.

## రాజేంద్రనగర్‌లో మొయినుద్దీన్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

రెసిన్ తయారీలో ఉపయోగించే పలు రసాయన పదార్థాలను గుజరాత్ ఏటీఎస్ స్వాధీనం చేసుకుంది. మొయినుద్దీన్ పాకిస్తాన్ నుంచి వచ్చిన హ్యాండ్లర్ ఆదేశాల మేరకు ఈ విషాన్ని తయారు చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా లభించినట్టు అధికారులు తెలిపారు. సయ్యద్ మొయినుద్దీన్ చైనాలో ఓఃఃఄూ పూర్తి చేసి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి, ఆన్‌లైన్ ట్రీట్‌మెంట్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్నాడు. అతనితో పాటు గుజరాత్ ఏటీఎస్ నలుగురిని అరెస్ట్ చేసింది. మోయినుద్దీన్ నుండి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ప్రత్యేక బృందం విచారణ జరుపుతోంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

**పరకాల, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):** పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మంగళవారం వ్యవసాయ మార్కెట్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయలు





బోనస్ ప్రకటించడం ద్వారా అత్యధికంగా రైతులు వరి ధాన్యాన్ని సాగు చేస్తున్నారు. రైతులు తమ పండించిన పంటను 17 తేమ శాతానికి మించకుండా ప్రభుత్వం ద్వారా కేటాయించబడినటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మీరు అమ్ముకున్నట్లయితే సన్న వడ్లకు 2389 తో పాటు 500 రూపాయల బోనస్ కలిపి 2889 రూపాయలు డైరెక్ట్ గా మీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్డీవో నారాయణ, పరకాల ఎమ్మార్వో విజయలక్ష్మి, పరకాల ట్రైనింగ్ ఎంపీడీవో విమల, పరకాల ఏపీవో ఇందిర, పరకాల ఎస్. హెచ్. ఓ.సిఐ క్రాంతి కుమార్, పరకాల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ ,పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,పరకాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, బుడిమే రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లల కుమార్ ,నోడల్ ఆఫీసర్ మతిన్ సుల్తాన్, పిఏసిఎస్ సెక్రెటరీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు




ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు స్వయంగా కిట్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) అందజేసినట్లు తెలిపారు. జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి ఇలాంటి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా టిబి నివారణాధికారి శ్రీమతి కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

**నిజామాబాద్,నవంబర్11(ప్రజాజ్యోతి):** నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలకలం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు. మంగళవారం ఉదయం 8 గంటలకు చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967